## ప్రాణదాన పథకం క్రింద 91 మంది పేదరోగుల ఎంపిక



తిరుపతి, జూలై 27, మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రిలో టీటీడీ జేఇవో, స్విమ్స్ సంచాలకులు ఉప కులపతి సదాభార్గవి ఆధ్వర్యంలో ప్రాణదాన కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. 91 మంది పేదరోగులను ఉచితశస్త్ర చికిత్సలకు ఎంపిక చేయడం జరిగిందని స్విమ్స్ సంచాలకులు ఉప కులపతి సదాభార్గవి తెలిపారు. పేషంట్ల ఆరోగ్య స్థితిగతులను, బియ్యం కార్డు కలిగి దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను వారి అర్హతలను బట్టి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిం చడానికి వివిధ విభాగాల క్రింద ఎంపిక చేయడం జరిగింది. కార్డి యాలజి -01, కార్డియో థొరాసిక్ 04, ఎండోక్రైనాలజి -01, జనరల్ సర్జరి - 03, మెడిసిన్- 03, మెడికల్ ఆంకాలజీ-03, నెప్రాలజి-16, న్యూరాలజీ-12, న్యూరో సర్జరీ-16, గైనకాలజి-01, రేడియాలజి -01, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి 14, రేడియేషన్ అంకాలజి 09, సర్జి కల్ ఆంకాలజి-06, యురాలజి-01 మొత్తం 91 మంది పేదరోగుల ను ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపిక చేయడం జరిగింది. పేదరోగులకు ప్రాణదానం క్రింద ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడానికి ఆర్థిక సహా యం చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యానికి ఈ సందర్భంగా పేషంట్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి చేయూతనిచ్చే టి.టి.డి. ప్రాణదాన పథకానికి దాతలు, సంస్థలు సహృదయంతో ముందుకు వచ్చి విరివిగా అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాణదాన కమిటీ సభ్యులు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డావ రామ్, ఆర్. ఎం.ఓ. డా కో టిరెడ్డి, ఎస్.రవిప్రసాద్ అడిషనల్ ఎఫ్.ఎ.ఎస్.సి.ఎ.ఓ. డావ మురళీ .దర్రావు సిఎం.ఓ. టిటిడి, డావ కిషోర్ ఆర్.ఎం.ఓ, బర్డ్ హాస్పిటల్, డావ ఇ.బి.దేవి,స్విమ్స్‌వివిధ విభాగాధిపతులు, డాక్టర్లు, పాల్గొన్నారు.

## జిల్లా నుండి జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా 13 మంది విద్యార్థులు

- రూ.2 కోట్ల 19 లక్షల 82 వేల 841
- జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్





చిత్తూరు, జూలై 27, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా నుండి జగనన్న విదేశీ విద్యాదీవెన కింద చదువుతున్న విద్యార్థుల కు శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రెండవ విడత జగనన్న విదేశీ విద్యా దీవెన కు సంబంధించి రెండవ విడత నిధులు బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమచేసే కార్యక్రమం జరగగా చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నుండి శిక్షణా కలెక్టర్ వై. మేఘస్వరూప్,మేయర్ ఆముద,రాష్ట్ర మొ దిలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్, రాష్ట్ర పాలఏకిలి చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ చైర్పర్సన్ కేజే. శాంతి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్పర్సన్ భారతి లతో కలసి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు సైతం ప్రపంచంలోని టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యా కోర్సులు అభ్యసించేలా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25 కోట్ల వరకు, ఇతర విద్యార్థులకు రూ. 1 కోటి వరకు వంద శాతం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. చిత్తూరు జిల్లా నుండి 13 మంది విద్యార్థులు విదేశాల్లో యూనివర్సిటీలో చదువు తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు.అనంతరం జిల్లా నుండి విదేశాలలో చదువు కొనే 13 మంది విద్యార్థులకు రెండవ విడతగా రూ.2,19,82,8 41 మెగా చెక్కును విదేశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, బిసి సంక్షేమ మరియు సాధికారత అధికారి రబ్బానీ బాషా,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 15 మంది విద్యార్థులకు రూ. 2,31,04,001 జమ



తిరుపతిటౌన్, జూలై 27, మనం న్యూస్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ, అగ్రవర్ణాలకు చెందిన పేద విద్యార్థులు ప్రపంచంలోని టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యా కోర్సులు అభ్యసించేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించే దిశలో జగనన్న విదేశీ విద్యా దీవెన అమలులో భాగంగా రాష్ట్రంలో ఈ ఏడాది టాప్ విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందిన అర్హులైన 357 మంది విద్యార్థులకు సాయంగా రూ. 45.53 కోట్లను కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి గురువారం ఉదయం సంబంధిత మంత్రులతో కార్యదర్శులతో కలిసి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయగా, తిరుపతి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కే వెంకటరమణ రెడ్డి సంబంధిత అధికారులతో, లబ్ధిదారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందని, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి కంప్యూటర్ బటన్ నొక్కి రాష్ట్ర వ్యాప్తంగా విదేశీ విద్యా దీవెన నగదు అర్హులైన లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసారని, గత విద్యా సంవత్సరం 2022-23, ఈ విద్యా సంవత్సరం 2023-24 కు గాను టాప్ విదేశీ యూనివర్శిటీల్లోని వాటిలో అడ్మిషన్లు పొందిన జిల్లాలోని మొత్తం అర్హత కలిగిన 15 మంది విద్యార్థులకు చెందిన ఖాతాల్లో రూ. 2,31,04,001 నగదు జమతో లబ్ది చేకూరిందని తెలిపారు. మన తిరుపతి జిల్లాలోని ముగ్గురు విద్యార్థులు ఈ పథకం కింద ఎంపిక కాగా, వారు ఈబి.సి కేటగిరీలో ఎంపిక అయ్యారని వారికి రూ. 38,58,242, గత 2022-23 విద్యా సంవత్సరం కు చెందిన విద్యార్థులకు రూ. 1,92,45,759 లబ్ది చేకూరింది అని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ముగ్గురు ఈబిసి విద్యార్థులకు మొదటి వాయిదా ట్యూషన్ ఫీ రీయింబర్స్మెంట్ 25శాతం మొత్తాన్ని లబ్ధిదారులు చింతా చరణ్ కుమార్ రెడ్డి, కంప్యూటర్ సైన్సెస్ న్యూయార్క్ యూనివర్సిటీ, న్యూయార్క్ సిటీ కొరకు రూ. 15,36,500 పులిచెర్ల జవహర్ రెడ్డి అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్ కోర్స్ యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్ బర్గ్, యుకే రూ. 9,82,505 లెక్కల పూడి దషితా చౌదరి ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్, న్యూయార్క్ యూనివర్సిటీ, న్యూయార్క్ సిటీ రూ. 13,39,236 నగదు వారి ఖాతాల్లో జమ అయిందని తెలిపారు. క్యూఆర్ ప్రపంచ ర్యాంక్ విదేశీ విశ్వవిద్యాలయాలలో/ టైమ్స్ హైయ్యర్ ఎడ్యుకేషన్ రాంకింగ్ ప్రకారం మెడిసిన్, లా, జర్నలిజం, మొదలైన 21 ఫాకల్టీలకు సంబంధించి టాప్ 50 ర్యాంకులు సాధించిన యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ మరియు ఈఆర్సి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి మెరిట్ను ప్రోత్సహించేందుకు, ప్రభుత్వం ఎస్సీ/ ఎస్టీ/ బీసీ/ మైనారిటీ విద్యార్థులకు గరిష్టంగా రూ. 1.25 కోట్ల వరకు, మిగిలిన విద్యార్థులకు గరిష్టంగా రూ. ఒక కోటి వరకు ఎంతైతే అంత వంద శాతం ట్యూషన్ ఫీజు రీయింబర్స్మెంటును అందిస్తోందని విమాన, వీసా చార్జీలు సైతం రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ ద్వారా ప్రపంచంలోని 320 కి పైగా ఉత్తమ కళాశాలల్లో ఉచితంగా చదువుకునేందుకు మన రాష్ట్ర విద్యార్థులకు అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు కుటుంబ వార్షిక ఆదాయ పరిమితిని రూ. 8 లక్షలకు పెంచారని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జగనన్న విదేశీ విద్యా దీవెన లబ్ధిదారులకు రూ.2,31,04,001 మెగా చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ ఇన్చార్జి అధికారి భాస్కర్ రెడ్డి తదితర అధికారులు మరియు వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీతో సాధ్యం

- మహాశక్తి మేనిఫెస్టో ప్రచార రథం ప్రారంభం
- పులివర్తి సుధా రెడ్డి



చంద్రగిరి, జూలై 27, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరవేయడానికి నిబంధనలు లేవు వివక్షలేదు మహిళలు సాధికారత తెలుగుదేశం పార్టీతో సాధ్యమవుతుందని, తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. గురువారం చంద్రగిరి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర నియోజవర్గంలోని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళానారీమణులుతో కలసి పులివర్తి సుధా రెడ్డి మహాశక్తి మేనిఫెస్టో టిడిపి ప్రచార రథం ప్రారంభించారు. ముందుగా చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయానికి చేరుకుని మహాశక్తి టిడిపి మేనిఫెస్టో ప్రచార రథం కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా పక్షపాతి చంద్రబాబు అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డ నిధి పథకం 18 సంవయసు నిండిన ప్రతి చదువుకున్న స్త్రీకి నెలకు రూ 1500/లు, తల్లికి వందనం పథకం ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఒక సంవత్సరానికి రూ 15,000/లు అందిస్తుందని, తెలుగుదేశం పార్టీ రాగానే మహిళలకు అందిస్తుందని ఆమె తెలిపారు. ప్రచార రథం ప్రతి పల్లె పల్లెలో మహాశక్తి టిడిపి మేనిఫెస్టో ప్రచార రథం తిరిగి, మేనిఫెస్టో పథకాల కరపత్రాలను పంచుతూ, ప్రజలకు తెలియజేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి సింగ్ సుధా, లంకెళ్ల లలిత, సునీత సునీల్, అమ్ములు, స్వప్న, గౌస్ బాష, రమేష్ రెడ్డి, ప్రవీణ్ రాయల్, సక్కూరు ధనంజయ రెడ్డి, రాజుల గారి వినోద్ కుమార్ రెడ్డి, రాకేష్ చౌదరి, మన్సూర్, నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామకుప్పం మండల వాల్మీకి సంఘ కమిటీ అధ్యక్షుడుగా మురళీధర్



రామకుప్పం, జూలై 27, మనం న్యూస్ : రామకుప్పం మండలం వాల్మీకి సంఘ సమావేశం గురువారం స్థానిక శ్రీ వళ్ళీదేవసేనశ్రీ సుబ్రమణ్యా స్వామి గుడివద్ద జరిగింది ఈ సమావేశంలో మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడుగా సి. మురళీధర్ కార్యదర్శిగా నాగరాజుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ముద్దునపల్లికి చెందిన సి మురళిధర్ మరియు కార్యదర్శులుగా మనేంద్రం కు చెందిన నాగరాజును మరియు బల్ల గ్రామానికి చెందిన యువరాజును ప్రధాన కార్యదర్శులుగా ఆ సంఘం నేతలు మరియు వాల్మీకి సంఘం కుటుంబ సభ్యులందరూఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సంఘం నూతన అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ నా పై నమ్మకంతో నన్ను వాల్మీకి సంఘం అధ్యక్షుడుగా ఎన్నుకున్న కులస్తులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ వాల్మీక సంఘం తరపున నా యొక్క కర్తవ్యాలను విధులను సక్రమంగా పాటిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో , పార్లమెంట్ వాల్మీకి సాధికార సమితి కన్వీనర్ బేటప్ప నాయుడు, రాష్ట్ర వాల్మీకి సాధికార సమితి సభ్యులు సింగిరి శ్రీనివాసులు, నియోజకవర్గ వాల్మీకి సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, జిల్లా సాంస్కృతిక సంఘం అధ్యక్షులు గిరిరాజులు నాయుడు, వాల్మీకి సంఘం సభ్యులు జయరామ్ నాయుడు, రామచంద్రుడు, గుడిపల్లి వాల్మీకి సంఘం అధ్యక్షులు మునిరత్నం నాయుడు, గోవిందస్వామి, కోనేరు కుప్పం సతీష్, మంచుకొండ ప్రభాకర్, కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటరమణ, పేరూరు రామచంద్రప్ప రామకుప్పం మండల వాల్మీకి సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిఎల్ఓలను ఇఆర్ఓలు తరచూ సమీక్ష నిర్వహించండి

- రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎల్ఏల నియామకం చేపట్టండి
- జెసి డి కె బాలాజీ



తిరుపతిటౌన్, జూలై 27, మనం న్యూస్: జిల్లాలోని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి (ఎలక్టరోల్ రిజిస్ట్రేషన్ అధికారి) ప్రతిరోజు బి.ఎల్.ఓ.లు ప్రత్యేక ఓటర్ల సవరణ - 2024 మేరకు వారి పరిధిలో ప్రతి ఇంటిని సమగ్ర ఓటరు సర్వే చేపట్టాలని సూచిస్తూ, తరచూ సమీక్ష నిర్వహించాలని జెసి డి.కె.బాలజీ ఆదేశించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వారి సూచనల మేరకు జెసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఇఆర్ఓ, ఎఇఆర్ఓలతో ప్రత్యేక ఓటర్ల సవరణ - 2024పై సమావేశమయ్యారు. జెసి మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ - 2024 సర్వే చేపట్టి ఫ్రీ అండ్ ఫేర్ ఓటర్ల జాబితా లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ నెల 21 నుండి బిఎల్ఓలు ఇంటింటి సర్వే చేపడుతున్నారని బి.ఎల్.ఎ.లు సహకరించి సూచనలు ఇవ్వాలని, వారి నుండి సరైన సమాధానం లేకుంటే ఇఆర్ఓ,లకు సరియన ఆధారాలతో పిర్యాదు చేస్తే పరిశీలించి వారిపై చర్యలు ఉంటాయని అన్నారు. ప్రత్యేక ఓటర్ల సవరణ - 2024 భాగంగా నియోజక వర్గస్థాయి, జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రనిదుల సమావేశాలు ప్రతి వారం జరుపుతున్నామని, ఇది రెండవ సమావేశమని సలహాలు, సూచనలు ఇవ్వాలని, ఆగష్టు 21 వరకు ఇంటింటి సర్వే జరగనున్నదని తెలిపారు. జిల్లాలో 7 నియోజక వర్గాల్లో 5,82,495 కుటుంబాలు వున్నాయని, ఇప్పటివరకు 40 వేల గృహాలు పూర్తీ అయ్యాయని ,8376 క్లైములు వచ్చినట్లు వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వీటిపై ఏదైనా సందేహాలు వుంటే నివృత్తి చేసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన మేరకు ప్రత్యేకంగా తిరుపతి నియోజక వర్గంలో ఓటర్ల డోర్ నెంబర్లు జీరో లేకుండా మునిసిపల్ కార్పోరేషన్ టాక్స్ ఇన్వాయిస్ మేరకు సరిదిద్దే పనిలో వున్నారని త్వరగా పూర్తీ చేస్తారని తిరుపతి మునిసిపల్ డిప్యూటి కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి వివరించారు. చంద్రగిరిలో బి.ఎల్.ఓ.ల పర్యటన సరిగాలేదని, గతంలో పోలింగ్ కేంద్రాల మార్పు వంటివి పరిశీలించాలని కోరగా ఇ.ఆర్.ఓ కనక నరసారెడ్డి పరిశీలించి చర్యలు తీసుకోనున్నామని వివరించారు. ఈ సమీక్షలో డిఆర్ ఓ కోదండ రామి రెడ్డి, ఇ ఆర్ఓలు కిరణ్ కుమార్, రామారావు, చంద్రముని, కనక నరసారెడ్డి, నగరపాలక డిప్యూటి కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి వరప్రసాద్, టిడిపి మనోహరాచారి, సి.పి.ఎం. నాగరాజు, ఎఇఆర్ఓలు మరియు తహసిల్దార్లు వెంకటరమణ, జరీన, ఎన్నికల తహసిల్దార్ సురేష్, డిటి లు కిరణ్మయి, విజయభాస్కర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లే అవుట్లను అడ్డుకున్న అధికారులు



తొట్టంబేడు, జూలై 27, మనం న్యూస్: మండలంలోని పొయ్యి పంచాయితీ పొయ్యకొత్తూరు గ్రామానికి వెళ్లే రోడ్డు నందు సర్వేనెంబర్ 63/02, 02ఎ నెంబర్లులో 2.70 ఎకరముల వ్యవసాయ భూమి,బంజర భూమిని కొందరు రియల్ ఎస్టేట్ దారులు నివాసయోగ స్థలములగా మార్చుటకు గ్రామ పంచాయతీ నుండి గాని,టౌన్ కంట్రీ ప్లానింగ్, పట్టణాభివృద్ధి సంస్థ వారి సాంకేతిక అనుమతి పొందకుండా ముందస్తు పనులు చేసినందుకు గాను రెవెన్యూ అధికారులు గురువారం నాడు అక్రమ లే ఔట్లుగా గుర్తించి హెచ్చరిక బోర్డులను పెట్టారు. రియల్ ఎస్టేట్ దారులకు 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ నందలి సెక్షన్ 121 జీవో యం.ఎస్ నంబర్ 67 పి.ఆర్.డి తేదీ 26.02.2002 ని అనుసరించి జారీ నోటీసులు చేశారు. నోటీసులు అందిన తేదీ నుండి ఏడు రోజుల లోపల ఎవరిని ఇవ్వాలని ఇందులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి తరునాక్షి రెడ్డి, పంచాయతీ సెక్రటరీ మణి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఫారెస్ట్ కార్మిక సమస్యలను పరిష్కరించండి

- సిఐటియు ధర్నా



పుత్తూరు, జూలై 27, మనం న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానంలో ఫారెస్ట్ కార్మికులు పనిచేస్తున్నారు వారికి టైం స్కేలు ఇవ్వాలని పర్మనెంట్ చేయాలని వెయ్యి రోజులుగా నిరసన తెలియజేస్తున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి పట్టించుకోవడంలేదనిఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో వారి సమ్మెకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన తెలియజేస్తున్నారు.అందులో భాగంగానే పుత్తూరులో కూడా సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద వారి సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారుఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ ఫారెస్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టీటీడీ ఈవో ధర్మారెడ్డి కోరిన నిమ్మకు నిరీతినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఫారెస్ట్ కార్మికులు 1000 రోజులుగా నిరసన దీక్షలో కరోనాను లెక్కచేయకుండా, వాన, ఎండను లెక్కచేయకుండా పోరాటం చేస్తుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారానికి రాకముందు పాదయాత్ర సందర్భంగా నేను అధికారానికి వచ్చి నెల రోజుల్లో మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఇంతవరకు నెరవేర్చేదని ఆవేదన వ్యక్తం చేస్తారుఇప్పటికైనా టీటీడీ ఈవో ధర్మారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పురుషోత్తం సిఐటి యు నాయకులు కెఆర్ సుబ్రహ్మణ్యం పిలై సుధాకర్, రమేష్, కృష్ణమూర్తి. కుమార్. గోవిందస్వామి. ఎస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## పిఈఎస్ ఆసుపత్రిలో అరుదైన చికిత్స



కుప్పం, జూలై 27, మనం న్యూస్ : పి.ఈ.ఎస్ ఆసుపత్రి నందు క్లిష్టమైన అరుదైన శస్త్ర చికిత్సఈ నెల 20వ తేదీ వికోట మండలం కుదవగడ్డ గ్రామానికి చెందిన సుమారు 31సంవత్సరముల వయస్సుగల రమేష్ అనే వ్యక్తి ట్రాక్టర్ ఆక్సిడెంట్ అయి రాత్రిసుమారు 8 గంటల సమయములో పి ఈఎస్ ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగానికి రావడంజరిగింది. ఇతనిని పరీక్షించిన ఎమర్జెన్సీ వైద్యులు అతని యొక్క ముఖంరెండుభాగాలుగా చీలిపోయినట్లు ముఖం నందలి రక్తనాళాలు, కండరాలు దెబ్బతిన్నట్లుగుర్తించి ఇందుకు ప్లాస్టిక్ సర్జరీ, మత్తు వైద్యులు, ఈఎన్‌టి వైద్యులు పర్యవేక్షణ అవసరమనిఇది కష్టంతో కూడిన వైద్యం అని పేషెంట్ సహాయకులకు తెలియజేయగా వారుఅందుకు సమ్మతించడంతో ఆసుపత్రి ప్లాస్టిక్ సర్జరీ విభాగమునందు అడ్మిట్ చేసిఎమర్జెన్సీ ఆపరేషన్ నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలియజేసింది. ప్లాస్టిక్‌సర్జరీ వైద్యులు డా ప్రమోద్, డా దాక్షిణ్య, మత్తువైద్యులు డా బషీర్, ఈ ఎన్‌టి వైద్యులు డాషఫీవుల్లా బృందంచే సుమారు 5 గంటలసేపు ఆపరేషన్ నిర్వహించినట్లు ఈ యొక్కఆపరేషన్‌ను డా వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా నిర్వహించినట్లుతెలియజేసారు .ప్రస్తుతం పేషెంట్ పూర్తిగా కోలుకొని పూర్తి స్థితికి వచ్చినట్లు ఇతనికి ఎలాంటి ఇబ్బందులు లేనందున ఈ నెల 27 వతేదీ డిశ్చార్జ్ చేసినట్లు తెలియజేసారు.ఇలాంటి అరుదైన క్లిష్టతరమైన ఆపరేషన్‌లను కుప్పం ప్రాంత ప్రజలకు అతితక్కువఖర్చుతో కార్పొరేట్ స్థాయి ఆపరేషన్‌లను నిర్వహిస్తున్న ప్లాస్టిక్ సర్జరీ, మత్తు వైద్యులుమరియు ఈ ఎన్ టి వైద్య బృందాన్ని ఆసుపత్రి యాజమాన్యం అభినందించినారు.

## ప్రధానమంత్రి కిసాన్ సంవృద్ధి కార్యక్రమం



కుప్పం, జూలై 27, మనం న్యూస్: ప్రధాన మంత్రి కిసాన్ సంవృద్ధి కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ లైవ్ కార్యక్రమంలో మండల కేంద్రం కుప్పం అసెంబ్లీ నందు ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.ఎస్ తులసినాథ్‌తో కలసి పాల్గొనడం జరిగింది. మండల బిజెపి అధ్యక్షులు వడివేలు ఓబిసి మండల అధ్యక్షుడు శ్రీధర్ మరియు దుకాణ వ్యవసాయ రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దాంతో మా ప్రధాని నరేంద్ర మోడీ గురించి ఇస్తున్న సబ్సిడీ పథకాలు గురించి వివరించడం జరిగింది

## నూతన విశ్రాంతి గృహాన్ని ప్రారంభించిన టీటీడీ ఛైర్మన్

తిరుమల, జూలై 27, మనం న్యూస్: తిరుమలలో అన్నమయ్య భవనం ఎదురుగా నిర్మించిన కావేరి విశ్రాంతి గృహాన్ని టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి ఈవో ఏవి.ధర్మారెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. హైదరాబాద్ స్థానిక సలహా మండలి అధ్యక్షులు శ్రీ భాస్కర్‌రావు విరాళంతో ఈ విశ్రాంతి గృహాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఛైర్మన్, ఈవోను దాత ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రిసెప్షన్ డెప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, విజివోలు బాలిరెడ్డి,గిరిధర్ రావు పాల్గొన్నారు.

# పుంగనూరు మున్సిపాలిటీలో వార్డు బాట

• పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి





సోమల, జూలై 27, మనం న్యూస్ : రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమస్యల పరిష్కారం దిశగా పుంగనూరు మున్సిపాలిటీలో వార్డు బాట కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. మొదటి రోజు 29వ వార్డు హనుమంతరాయుని పేట లో ప్రారంభమైంది. ముందుగా హనుమంతుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. 29, 28, 27, 26, 20 మరియు 18వ వార్డుల్లో పర్యటించిన కొనసాగింది..మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. పలు ఆర్వో ప్లాంటులు, సిసి రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ రాయలసీమ ప్రాంతంలో రైతులకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి సమయంలో జలయజ్ఞం ద్వారా యుద్ధప్రాతిపదికన పనులు చేశారని పేర్కొన్నారు.అదే తరహాలో నేడు సిఎం వైఎస్ జగన్ ప్రాజెక్టులు నిర్మిస్తున్నాని, చంద్రబాబు కళ్లు ఉండి కూడా అభివృద్ధి చూడలక పోతున్నారని విమర్శించారు. ఈ ప్రాంతంలో మూడు ప్రాజెక్టులు నిర్మాణంలో ఉంటే వాటికి స్టే తెచ్చి అడ్డుకుంటున్న ఘనత చంద్రబాబు దే అన్నారు. సొంత నియోజకవర్గమైన కుప్పం కు కూడా నీరు ఇవ్వలేని స్థితిలో చంద్రబాబు ఉన్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు చేసే విమర్శలు నమ్మే పరిస్థితిలో ఎవరు లేదన్నారు. చంద్రబాబు చిత్తూరు జిల్లా అభివృద్ధి నిరోధకుడిగా ఉన్నాడని చెప్పారు. సిఎం వైఎస్ జగన్ సొంత నియోజకవర్గం నుండి ఈ ప్రాంతానికి నీరు ఇవ్వాలని నిర్ణయిస్తే, చంద్రబాబు నాయుడు, అయన బంధువులు అంతా కలిసి సుప్రీం కోర్టులో స్టే తెచ్చారని,వారు కూడా రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడటం దురదృష్టకరం అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప పుంగనూరు మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి మున్సిపల్ చైర్మన్ అలీం భాష నాయకులు వెంకటరెడ్డి యాదవ్, కొండవీటి నాగభూషణం, అమ్ము, రాజేష్, సూరి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## సారూ.. టాయ్‌లెట్ యాడ పోయాలి సారూ..



కుప్పం, జూలై 27, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటి సంబంధించి నడిభోడ్డున కోట్లాది రుపాయలు వెచ్చించి నాటి తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో నిర్మించిన డాక్టర్ వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ను గత సంవత్సరం ఆగమేఘాలపై ప్రారంభించారు . ఇందులో తహసిల్దార్, సబ్ రిజిస్టర్, ఖజానా కార్యాలయాలు ఏర్పాటు ప్రస్తుతం కార్యకలాపాలు కొనసాగిస్తుండగా కార్యాలయాలకు ప్రతి నిత్యం వందలాది ప్రజలు వస్తూ పోతూ ఉంటారూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మరుగు దొడ్లు (టాయిలెట్స్) అందుబాటులో లేకపోవడం శోచనీయం అని స్థానికులు అభిప్రాయపడ్డారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట శని అన్న చందగా మరుగుదొడ్లు ఉన్నప్పటికి అధికారులు వాటికి తాళాలు వేయడంతో మూత్ర విసర్జన ఎక్కడ చేయాలో తెలియక కొంతమంది మరుగుదొడ్ల డోర్లపై మూత్ర విసర్జన చేస్తూ ఉండటంతో కార్యాలయాలు కంపు కొడుతున్నాయి. దీనికి తోడు రిజిస్టర్ కార్యాలయం సమీపంలో డాక్యుమెంట్ రైటర్లు సైతం తమ కార్యకలాపాలకు అక్కడే గుంపులు గుంపులుగా తిష్ట వేసి వారితో పాటు ప్రజలు కూడ ఆ కంపును భరించాల్సి వస్తోందని, ప్రజలు ఆ కంపులోనే తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరుగుదొడ్లకు వేసిన తాళాలు తీసి మరుగుదొడ్లను ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు .

## విద్యార్థులకు మాదకద్రవ్యాలు ఈవిటీజింగ్, సైబర్ క్రైమ్‌పై అవగాహన

• పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుకుమార్




చంద్రగిరి, జూలై 27, మనం న్యూస్ : చంద్రగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు వినియోగం - అనర్థాలు, ఈవిటీజింగ్, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ యంఎస్ సుకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. గురువారం ఈ కార్యక్రమానికి సిఐ కె లీలారాణి, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్రాంచ్ ఎస్ఐ చైతన్య ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. విద్యార్థులు ఉద్దేశించి సీఐ లీలారాణి మాట్లాడుతూ జీవితంలో అత్యంత కీలకమైన విద్యార్థి దశ. ఈ దశలో వ్యసనాలకు బానిసగా మారితే భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. ఎస్ఐ చైతన్య మాట్లాడుతూ నేటి సమాజంలో ఆగడాలకు గంజాయి డ్రగ్స్ ఆల్కహాల్ సిగరెట్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే ఆరోగ్యంతో పాటు సమాజంలో విలువలను నశిస్తాయని తెలిపారు. ఏ ఎస్ ఐ రోహిణి మాటాడుతూ స్త్రీల పట్ల అభ్యంతరంగా అసభ్యంగా ప్రవర్తించడం ఇబ్బంది పెట్టడం జరిగితే దిశ యాప్ తెలపవచ్చని ఆమె అన్నారు. ప్రిన్సిపాల్ సుకుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు క్రమశిక్షణ మెలిగి చక్కగా చదువుకుని లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. సైబర్ మాసంలో ఎక్కువగా చదువుకున్న వారే మోసపోతున్నారని, ఆన్ లైన్ ద్వారా మోసాలు గ్రామీణ ప్రజలు, చదువుకున్న వారు బోల్తా పడుతున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సెట్విన్ మేనేజర్ మోహన్, విభాగాధిపతులు డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ పి భక్తవత్సలం, డాక్టర్ టి నరసింహారెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి ఎన్ సుభాష్ చంద్రబోస్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 121 పెద్దూరు పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం



శాంతిపురం, జూలై 27, మనం న్యూస్: మండల పరిధిలోని 121 పెద్దూరు గ్రామ పంచాయతీలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎం ఎల్ సి భరత్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని తమ బిడ్డగా ఆదరించి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ కేఆర్జే భరత్ కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలకు మేలు జరుగుతుందని, సంక్షేమ పథకాలు అమలు చేయడం లో ఈ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని అన్నారు.వాలంటీర్ వ్యవస్థ ద్వారా పథకాలు అందిస్తున్నామని తెలిపారు.కాగా ఎమ్మెల్సీ భరత్ కు 121 పెద్దూరు పంచాయతీ ప్రజలు, నేతలు ఘనంగా స్వాగతం పలికారు.అంతకు ముందు ఎమ్మెల్సీ భరత్ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బంది హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో ఏఎస్ హేమామాలిని సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్సీకి పేరు పేరునా పరిచయం చేశారు. అనంతరం పాతబడిపోయిన గ్రామ సచివాలయ భవనం వర్షం వస్తే ఉరుస్తుందని సర్పంచ్ ఏజీ వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్సీ భరత్ కు విన్నవించగా ఎమ్మెల్సీ భరత్ భవన మరమత్తులకు అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు.అనంతరం ఆయన సచివాలయంలోని విజిటర్స్ పుస్తకంలో సంతకం చేశారు.అంతకుమునుపు అయ్యప్ప దీక్ష లో ఉన్న ఎమ్మెల్సీ భరత్ కు స్థానిక వైసీపీ నేత ఎన్వీ చలపతి కుటుంబ సభ్యులు వారి స్వగృహం వద్ద పాదపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎస్ శ్రీనివాసులు, ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి, మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, 121 పెద్దూరు, పంచాయతీ సర్పంచ్ ఏజీ వెంకట్రామిరెడ్డి, కోనేరు కుప్పం సర్పంచ్ జ్యోతి రామకృష్ణ రెడ్డి, ఎంపీటీసీలు రవికుమార్, ఈశ్వరమ్మ రమేష్, రాష్ట్ర వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు నాగభూషణమ్మ సుబ్బరాజు, విశాలాక్షి సుకుమార్, నాగమ్మ చెంగప్ప, రెస్కో డైరెక్టర్ ఎన్ రామకృష్ణ,కో ఆప్షన్ సభ్యుడు బి నిస్సార్, శాంతిపురం పిఏసిఎస్ అధ్యక్షుడు సి. మునిరత్నం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వీరభద్రప్ప,నేతలు మురళీ మోహన్ రెడ్డి,చలపతి, లోకేష్ రెడ్డి, గజ్జల రమేష్, బాబురెడ్డి, రమేష్, శివమణి, రమణప్ప, అధికారులు ఎంపీడీవో ఏఎస్ హేమామాలిని,ఏపిఎం గ్రీటా, డిటి కౌలేష్ వ్యవసాయ అధికారి జి అప్పోజి, డాక్టర్ వంశీకృష్ణ, ఏపిఓ అనిల్ కుమార్,హౌసింగ్ ఏఈ సతీష్, రెస్కో ఏడి శంకర్, పంచాయతీ కార్యదర్శి నరేష్,విఆర్ఓ షఫీ ఉల్లా, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ కార్మికుల ఆవేదన మీకు పట్టదా

• తక్షణమే వీరికి న్యాయం చేయండి

• జనసేన



తిరుపతి, జూలై 27, మనం న్యూస్: గత కొంతకాలంగా అటవీ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటం గురువారంతో వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని పార్టీలతోపాటు ప్రధానంగా జనసేన పార్టీ వారికి మద్దతు తెలపడం జరిగింది..ఈ సందర్భంగా అటవీ కార్మికుల ఆవేదన ఈ ప్రభుత్వానికి, టిటిడి అధికారులకు పట్టదా అని, తక్షణమే వీరికి న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని, తిరుపతిలో వారాహి యాత్ర పర్యటనలో ఈ సమస్యలపై మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతామని వీరికి న్యాయం జరిగే వరకూ జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేన రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులతో కలిసి నగర అధ్యక్షుడు రాజారెడ్డి తెలియజేశారు.

## పేదోళ్ళకు అన్నం పెట్టిన ఘన చరిత్ర టిడిపిది

• కన్వీనర్ బెల్లంకొండ మురళి



చిన్నగొట్టిగల్లు, జూలై 27, మనం న్యూస్: రాష్ట్రంలో పేదోళ్ళకు అన్నం పెట్టిన ఘన చరిత్ర తెలుగుదేశంపార్టీ దేనని ఆ పార్టీ చిన్న గొట్టిగల్లు మండలాధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. గురువారం భాకారాపేటలో చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జి పులివర్తి నాని ఆదేశాలు మేరకు కన్వీనర్ బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ మురళి మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు అన్నం పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనన్నారు. పార్టీ ఆవిర్భావించినప్పుడే రాష్ట్రంలో ఉన్న కార్మిక,కర్షక, శ్రామిక, నిరుపేద ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదోళ్ల ఆకలి బాధలను తీర్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. అదే రాజకీయ స్ఫూర్తితో నారా చంద్రబాబు నాయుడు ,తమ ప్రభుత్వ హయాంలో అన్న క్యాంటీన్లతో పేదోళ్ల ఆకలి బాధలను తీర్చారని ఆయన గుర్తుచేశారు. పేదోళ్ల ఆకలి బాధలను తీర్చే అన్న క్యాంటీన్లను రాజకీయం చేసి మూసివేయడం పేదల పాలిట శాపంగా మారిందన్నారు. ఈసారి జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయ మని , అప్పుడు మూసివేసి ఉన్న అన్న క్యాంటీన్లను చంద్రబాబు నాయు డు సారథ్యంలో మళ్లీ ప్రారంభం కాబోతాయన్నారు. చిన్నగొట్టిగల్లు మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ మాట్లాడుతూ పేదోళ్ల ఆకలి బాధలను తీర్చడం కోసం పులివర్తి నాని చంద్రగిరి నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం పేద ప్రజల పాలిట వరంగా మారిందన్నారు. ప్రజల ఆశీస్సులతో పులివర్తి నాని ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలె పోరాడాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్, చిత్తూరు పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శులు కొట్టే శివకుమార్ మోహన్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి,కుమార్ స్వామిరెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు మునస్వామి నాయుడు, తెలుగు యువత, రైతు, వాణిజ్య విభాగ కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, అనంత చంద్రశేఖర్, రవీంద్రారెడ్డి రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి మౌలాలి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జేడీ బాలాజీ, భాకరాపేట గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం సీనియర్ నాయకులు డిష్ మణి,మున్నా, ప్రతాప్ రెడ్డి, జయచంద్రారెడ్డి, రామ తులసి రాయల్, సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు నగదు రివార్డు



కుప్పం, జూలై 27, మనం న్యూస్ : కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 18 దొంగత నాల కేసుల భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకుగాను జిల్లా ఎస్పీ శ్రీరీశాంత్ రెడ్డి చేతుల మీదుగా కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివ కుమార్, కానిస్టేబుల్,శంకర్ కు గురువారం ఉత్తమ సేవకు నగదు రివార్డులు అందుకున్నారు.

## నష్టపోయిన పంటను పరిశీలించిన అగ్రికల్చర్ అధికారిని భారతి



బుచ్చినాయుడు కండ్రిగ, జూలై 27, మనం న్యూస్: మండలంలోని భవాని శంకరపురం పంచాయతీలో గురువారం ఉదయం అగ్రికల్చర్ అధికారిని భారతి పరిశీలించి దెబ్బతిన్న వరి పంటను సందర్శించడం జరిగినది మండలంలో మూడు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షానికి కోతకు వచ్చిన వరి పంట పూర్తిగా దెబ్బతినడంతో వాలిపోయినటువంటి వరి పంట వాలిపోని పైరులు కూడా గమనించడం జరిగింది. ఈ సమస్య కెఎన్ఎమ్ 12638 రకంలో అధికంగా ఉంది దీని నివారణకు రైతులు మొదట ఇలాంటి పొలాల్లో నీరు నిలవ ఉండకుండా గట్లు కొట్టి పొలంలో నీరును పూర్తిగా లేకుండా తీసివేయాలి తర్వాత వెన్నులు బాగా తడిచే విధంగా రెండు మూడు శాతం ఉప్పు ద్రవాన్ని లీటర్ నీటికి 20 నుంచి 30 గ్రాములు ఉప్పు కలిపి స్ప్రేస్ చేసుకుంటే సమస్య ఉధృత తగ్గుతుంది ఉప్పునీటిని కోతకు సిద్ధమై వాలు పోయిన మరియు వాలిపోని పొలాల్లో కూడా స్ప్రే చేయాలి ఈ విధంగా కె ఎన్ ఎం1638 రకంలో ఈ సమస్య ఉన్న రైతులు పైన తెలిపినపద్ధతుల్లోఅవలంబించుకోవాల్సిందిగా తెలి యజేశారు ఈ కార్యక్రమంలో నష్టపోయిన వరి పంట రైతులు అగ్రికల్చర్ ఏవో భారతి ,అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసీపీ నేతలు



రామకుప్పం, జూలై 27, మనం న్యూస్ : రామకుప్పం మండలం వీర్నమల గ్రామపంచాయితీలోని కొందరు వై. సి. పి నేతలు గురువారం మంగళగిరిలో చంద్రబాబునాయుడు సమక్షంలో టి.డి.పి తీర్థం పుచ్చుకున్ననట్లు ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ మండల టి.డి.పి అధ్యక్షుడు ఏ.ఆనందరెడ్డి తెలియజేశారు వీర్నమల గ్రామపంచాయితికి చెందిన రాజా, శీను, అన్నామలై, సామాకుట్టి, షణ్ముగం గోవిందస్వామీ అంబుళగన్ వై.సి.పి నేతలు టిడిపిలో చేరికతో వీరికి చంద్రబాబునాయుడు కండు వాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్ర బాబు నాయుడు మాట్లాడతూ ఇతర పార్టీలోని మంచిపే రుగల యువత తటస్థాంగా ఉన్న వారిని పార్టీలో చేర్చుకోని వారికి భవిష్యత్తులో తగు గుర్తింపు ఇవ్వాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో వీర్నమల పంచాయితీ టి.డి.పి నేతలు జెయి రాజారామ్ భూపతి, శివాజీ నాయుడు, వెంకటేష్ ఉన్నారు.

## ఊట్లవారిపల్లిలో ఆగస్టు 6 నుంచి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు

• గోడ పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

• శ్రీ సుబ్రమణ్యస్వామి 54 అడుగుల విగ్రహ నిర్మాణ పనులపై ఆరా

పాకాల, జూలై 27, మనం న్యూస్: పాకాల మండలం ఊట్లవారి పల్లి ఆనందగిరి క్షేత్రంలో ఆగస్టు 6వతేదీ నుంచి 10వతేదీ వరకు శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రమణ్య స్వామి వారికి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేతులు మీదుగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ మహా సముద్రం పట్టాభిరెడ్డి కమిటీ సభ్యులతో కలసి గురువారం తుమ్మలగుంట గ్రామంలో ఆయన ఇంటి వద్దకు వెళ్లి ఆనందగిరి క్షేత్రం నుంచి తీసుకువెళ్లిన తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లు, కర పత్రాలను ఆవిష్కరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి సూచించారు. అనంతరం ఆలయం వద్ద నిర్మాణంలో వున్న 54అడుగుల శ్రీ సుబ్రమణ్య స్వామి విగ్రహ పనులు ఎంత వరకు వచ్చాయని ఆరా తీయగా అతి త్వరలో పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేస్తున్నామని పట్టాభిరెడ్డి వెల్లడించారు. పాకాల, పులిచెర్ల, చంద్రగిరి, పూతలపట్టు, పెనుమూరు, ఐరాల మండలాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున అక్కడకు వచ్చే అవకాశం ఉండటంతో ఎవ్వరికీ ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

### బ్రహ్మోత్సవాల వివరాలు...

ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆగస్టు 6వ తేదీ ఆదివారం వినాయకుని పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆదివారం రాత్రి మూషిక వాహనంపై స్వామి వారిని ఊరేగించనున్నారు. ఆగస్టు 7వతేదీన సోమవారం నందివాహనంపై శ్రీపార్వతీ పరమేశ్వర్ల ఊరేగింపు చేయనున్నారు. ఆగస్టు 8వ తేదీన మంగళ వారం ఉదయం స్వామి, అమ్మవార్ల దేవతామూర్తులకు భరణి అభిషేకం నిర్వహిస్తారు. అలాగే సాయంకాలం భరణి దిపోత్సవం అట్టహాసంగా చేపట్టనున్నారు. మంగళ వారం రాత్రికి నెమలి వాహనంపై శ్రీ సుబ్రమణ్య స్వామి ఊరేగింపు జరుగుతుంది. ఆగస్టు 9వ తేదీన బుధవారం ఆడికృత్తిక మహోత్సవం జరుగుతుంది. అదే రోజున రాత్రి 9 గంటలకు పుష్పపల్లికీ సేవ అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఆగస్టు 10వ తేదీన స్వామి, అమ్మవార్ల కల్యాణ మహోత్సవం తర్వాత ఉత్సవాలను ముగించనున్నారు.



## మద్యం తాగి వాహనాలు నడినందుకు 2 వేలు అపరాధం రెండు రోజులు జైలు




కుప్పం, జూలై 27, మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించిమద్యం తాగి వాహనం నడిపిన 7 మంది వాహనదారులను సోమవారం కుప్పం ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుప్పం కోర్టు వారిముందు హజరపరచగా వారికి కోర్టు వారు 2వేలు రూపాయలు జరిమాన మరియు 2 రోజులు జైలు శిక్ష విధించినారని అర్బన్ సిఐ శ్రీధర్ తెలిపారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి గోవు సంరక్షణ ట్రస్ట్ కు ఒక లక్ష రూపాయలు విరాళం

కాణిపాకం, జూలై 27, మనం న్యూస్: శ్రీ స్వామి వారి గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం - 1,00,116/- రూపాయలు, దాత - ఆద్య రెడ్డి బిల్లా , హనుమకొండ, వరంగల్ వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు ఉన్నారు.

## రూ.5 లక్షల సెల్‌ఫోన్లు సీజ్

- ఐదుగురి దొంగల ముఠా అరెస్ట్



మదనపల్లి క్రైమ్, జూలై 27, మనం న్యూస్: మదనపల్లిలో పోలీసులు సెల్ ఫోన్లు చోరీ చేసే దొంగల ముఠాను అరెస్టు చేసి, రూ. 5 లక్షల విలువైన సెల్ఫోన్లను సీజ్ చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి సీఐ మహబూబ్ బాషా కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి పట్టణంలోని పోలవీధిలో కాపురం ఉంటున్న మల్లికార్జున కొడుకు కె ఈశ్వర సాయికుమార్(27), త్యాగరాజ వీధిలో ఉంటున్న షేక్ మహమ్మద్ ఫాజిల్ హుస్సేన్(20), పోతుల వీధికి చెందిన గోయల్ అక్షయ్ కుమార్( 21), కలికిరి మండలం మహాల్ ఎర్రదొడ్డి పల్లికి చెందిన సప్పర్ల సాయి నరసింహ (23), పొన్నేటి పాలెం పనస మాకులపల్లికు చెందిన కిరికిరి యుగంధర్(19)లు ఒక ముఠాగా ఏర్పడి మదనపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో గత కొంతకాలంగా విలువైన మొబైల్ ఫోన్ల చోరీలకు పాల్పడే వారిని చెప్పారు. వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తూ మద్యం, గంజాయి వంటి చెడు వ్యసనాలకు బానిసలై దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా మదనపల్లిలో వరుసగా సెల్ ఫోన్ల దొంగతనాలు జరుగుతుండడంతో సీఐ మహబూబ్ బాస ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి, సెల్ ఫోన్ల దొంగల కోసం నిఘా పెంచడం జరిగిందని చెప్పారు. నెల రోజుల నిర్విరామ కృషితో క్రైమ్ పార్టీ, ఐడి పార్టీ సిబ్బందితో నిందితులను ఒక్కొక్కరినే వలవేసి పట్టుకుని తమదైన స్టైల్ లో విచారణ చేపట్టడంతో సెల్ ఫోన్‌ల దొంగల బాగోతం బయటపడిందని చెప్పారు. వారిచ్చిన పక్కా సమాచారంతో రూ.5 లక్షలకు పైగా విలువైన 17 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు అనంతరం నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సీఐ పేర్కొన్నారు.

## ప్రధాన మంత్రికి ధన్యవాదాలు తెలిపిన బిజెపి నాయకులు




రామసముద్రం, జూలై 27, మనం న్యూస్: దేశ వ్యాప్తంగా పీఎం కిసాన్ 14వ విడత డబ్బులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు రాజస్థాన్‌లో విడుదల చేసిన సందర్భంగా మరియు ఒక లక్ష కోట్ల రూపాయల వ్యవసాయ మౌలిక వసతుల నిధిని ఏర్పాటు చేసిన సందర్భంగా మండలంలోని బిజెపి నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశంలో 1.25లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను, మన రాష్ట్రంలో 4500 కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ గారు ప్రారంభించారని అన్నారు.ఈ కేంద్రాలలో రైతులకు నాణ్యమైన ఎరువులను మరియు క్రిమిసంహారక మందులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అందించడమే కాకుండా రైతులకు కావాల్సిన వ్యవసాయ పరికరాలను కూడా అందిస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు,రైతులు, భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మండలంలోని సమృద్ధి కేంద్రం వద్ద ధన్యవాదాలు తెలుపుతూకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు కమ్మవారిపల్లె ఆనంద్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షులు నాగభూషణం, మండల నాయకులు వెంకటేష్, శేఖర్, కిసాన్ సమృద్ధి కేంద్రం మేనేజర్ నారేవారిపల్లి కుమార్, మరియు రైతులు పాల్గొన్నారు.

## మణిపూర్ మానవ మృగాలను ఉరి తీయాలి

- అన్యాయ అక్రమాలను అరికట్టాలి
- నగరి సిపిఐ పార్టీ సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



నగరి, జూలై 27, మనం న్యూస్: గత కొన్ని రోజులుగా కొన్ని నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మహిళలను వివస్త్ర చేసి అ త్యాచారం చేసి చంపుతున్న అక్కడి రాష్ట్రంలో ఉన్న బిజెపి ప్రభుమత్వం నిస్సిగ్గుగా నిర్లక్ష్యంగా ఉండటాన్ని ఈ సమావేశంలో తీవ్రంగా ఖండిస్తు న్నాము,ఈ సంఘటనలో పాలు పంచుకున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వీరేంద్ర సింగ్ రాజీనామా చేయాలని, డిమాండ్ చేశారు.మణిపూర్‌లో చర్చలుపైన ఎస్సీలు పైన మైనార్టీలుపైన జరుగు దాడులను అకృత్యాలను యావత్ ప్రపంచం ఖండించాలని వారికి బాధితులకు సంఘీభావం నిలబడాలని పిలుపునిచ్చారు, వారికి అండగా ఉండాలని నగరిలో రేపు రెండు గంటలకు ఓం శక్తి టెంపుల్ నుంచి బ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి టవర్ క్లాక్ సెంటర్ నందు మానవహా రం నిర్వహించలని తీర్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు ు. కోదండయ్య ,బాబు, సరావుద్దీన్ వేలన్ భాష గోవిందస్వామి హర్షద్దు ఇబ్రహీం కుమారు గజేం ద్ర మురళి మజీద్, అహ్మద్, నటరాజన్ మహమ్మద్ రఫీ నడుంజేయం నటరాజన్ తదితరులు పాల్గొన్నారు

# వినుకొండలో రణరంగం



పల్నాడు, జూలై 27 (మనం న్యూస్): మరోసారి పల్నాడు జిల్లా వినుకొండ పట్టణం రణరంగంగా మారింది. టీడీపీవైసీపీ వర్గీయులు రాళ్ల రువ్వుకున్నారు. దీంతో పరిస్థితి ఒక్కసారిగా అదుపుతప్పింది. పరిస్థితులను కంట్రోల్‌కి తెచ్చేందుకు సీఐ గాల్లోకి కాల్పులు జరిపారు. ఇరువర్గాల ఘర్షణలో పలువురికి గాయాల య్యాయి. మరోవైపు ఇరువర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నం చేశారు. టీడీపీ నేతలపై తప్పుడు కేసులకు వ్యతిరేకంగా వినుకొండ బస్టాండ్ దగ్గర తెలుగుదేశం కార్యకర్తలు నిరసన చేపట్టారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ. ఆంజనేయులుతో పాటు 19 మంది టీడీపీ నేతలపై కేసులు నమోదు చేశారు. తప్పుడు కేసులకు వ్యతిరేకంగా టీడీపీ శ్రేణులు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వెళ్తున్న టీడీపీ వాళ్లను వైసీపీ కార్యకర్తలు అడ్డుకు న్నారు. వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైసీపీ వర్గీయులు జెండాలతో వచ్చారు. దీంతో ఇరు వర్గాలు పోటాపోటీ నినాదాలతో ఒక్కసారిగా వినుకొండ పట్టణంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. టీడీపీ వర్గీయులపై ఎమ్మెల్యే అనుచరులు దాడికి ప్రయత్నించారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. ఇదిలా ఉంటే ఇరు పార్టీల ఆందోళనలతో స్థానికులు భయాందో ళనకు గురయ్యారు. అయితే వినుకొండలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ముదిరిన వివాదంలో సీఐ అత్యుత్సాహంతో గాల్లోకి కాల్పులు జరపడంతో రణరంగంగా మారిందన్న విమర్శలు వచ్చాయి. వినుకొండ నియోజకవర్గంలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని టీడీపీ శ్రేణులు ఓ ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించాలని పోలీసులు టీడీపీ నేతలపై కేసులు పెట్టారు. ప్రజాస్వామ్యయుత నిరసనలపైనా కేసులు పెడతారా అని టీడీపీ నేతలు మరోసారి ర్యాలీ నిర్వహించారు. అయి తే ఈసారి పోలీసులు కాకుండా వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు ఎదురు వచ్చారు. వినుకొండ బస్టాండ్ సెంటర్‌లో రెండు వర్గాలు ఎదురు పడ్డాయి. అదే సమయంలో అక్కడకు వచ్చిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కారు దిగి టీడీపీ కార్యకర్తలపై దూసుకెళ్లడంతో పరిస్థితి ఒక్క సారిగా మారిపోయింది. పోలీసులు ఎమ్మెల్యేలను సర్ది చెప్పి పంపేశారు కానీ రెండు వర్గాల మధ్య ఘర్షణ మాత్రం ఉద్రిక్తతకు దారి తీసింది. టీడీపీ, వైసీపీ కార్యకర్తలు రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్న సమయంలో పోలీసులు తీవ్ర చర్యలకు దిగారు. సీఐ వెంటనే గాల్లోకి కాల్పులు జరిపారు. పరిస్థితి తీవ్రంగా మారడంతో ఇంటర్నెట్ నిలిపివేశారు. దాంతో ఎంత మంది గాయపడ్డారు పట్టణంలో ప్రశాంతత ఎలా ఉందన్నదానిపై సమాచారం బయటకు రాకుండా కట్టడి చేశారు. ఈ ఘటనలో పదిహేను మందికిపైగా టీడీపీ నేతలకు గాయాలయినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఉద్దేశ్య పూర్వకంగానే టీడీపీ నేతలు చేస్తున్న ర్యాలీ దగ్గరకు రెచ్చగొట్టారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన ఆవుల ఫారంకి అక్రమంగా మట్టి తరలించాలని జీవీ ఆంజనేయులు రెండు రోజుల క్రితం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అయితే ఇలా ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన ఆవుల ఫారం నుంచి నట్లు బోల్టులు దొంగిలించారని కేసులు పెట్టించారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. దీనిపై శుక్రవారం ఉదయం టిడిపి శ్రేణులు ర్యాలీ నిర్వహిం చాలని నిర్ణయించారు ర్యాలీగా ఆర్టీసీ బస్టాండ్ వద్దకు రాగానే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన అనుచరులతో టిడిపి ఆందోళన కారుల వద్దకు వచ్చి పరుష పదజాలంతో దూషించడమే కాక ఘర్షణ వాతావరణంలో సృష్టించారని అందుకే పరిస్థితి దిగజారిందని టీడీపీ నేతలు అంటున్నారు. వినుకొండలో రాను రాను రాజకీయం ఉద్రిక్తంగా మారుతోంది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు, వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మధ్య పరస్పర ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. బ్రహ్మనాయుడు భారీ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు చేస్తున్నారు. కోర్టుల్లో కూడా పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. ఈ వ్యవహారం రాను రాను రెండు పార్టీ మధ్య ఉద్రిక్తతకు దారి తీస్తోంది. దాడుల వరకూ రావడం సంచలనంగామారింది. పరిస్థితి శాంతియుతంగా అదుపు చేసే అవకాశాలు లేకపోవటం మరింతగా ఉద్రిక్తత నెలకొనే ప్రమాదం ఉండటంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. లాఠీలతో ఆందోళనకారులను చెదరగొట్టా రు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడిని అక్కడి నుంచి తరలించారు. ప్రస్తుతం వినుకొండలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. ప్రధాన సెంటర్‌లో దుకాణాలు మూయించారు పోలీసులు. రాళ్ల దాడిలో వైసీపీ, టీడీపీ వర్గాలకు చెందిన 200మంది వరకు గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## ప్లాన్ ప్రకారమే నాపై దాడి చేశారు



గుంటూరు: వినుకొండలో టీడీపీ నేతలు దౌర్జన్యానికి ఒడిగట్టారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కారుపై టీడీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డారు. బ్రహ్మనాయుడు కారుపై టీడీపీ కార్యకర్తలు రాళ్ల దాడి చేశారు. ఈ ఘటనలో ఎమ్మెల్యే గన్‌మెన్‌కు గాయాలయ్యాయి. ఈ సంద్భరంగా ఎమ్మెల్యే బ్రహ్మనాయుడిని టీడీపీ శ్రేణులు అరగంటపాటు అడ్డుకున్నారు. వారి రాళ్ల దాడిలో ఎమ్మెల్యే కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. రాళ్ల దాడిలో ఎమ్మెల్యే గన్మెన్కు గాయాలయ్యాయి. ఈ క్రమంలో టీడీపీ శ్రేణులు దాడికి నిరసనగా వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు మద్దతుగా పార్టీ కార్యకర్తలు అక్కడికి తరలివచ్చారు. ఈ క్రమంలో వినుకొండలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు భారీగా మోహరించారు. అనంతరం.. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు మీడియాతో మాట్లాడుతూ.. నేను జగనన్న సురక్ష కార్యక్రమానికి వెళ్తుంటే దాడికి దిగారు. టీడీపీ నేతలు నా కారుపై రాళ్ల దాడి చేశారు. కావాలనే వారు ప్లాన్ ప్రకారం నాపై దాడి చేశారు. నాపై భౌతికంగా దాడి చేయాలని ప్లాన్ చేశారు. టీడీపీ కుట్రలను తిప్పి కొడతాం. ప్రజల కోసం ప్రాణాలైనా ఇస్తాను. రెండు రోజుల క్రితం నా డెయిరీ ఫామ్ను ధ్వంసం చేశారు. ఇక్కడ జీవీ ఆంజనేయులు వంటి చెత్త నేతలు ఉన్నారు. ప్రజల తిరుగబాటుతో తోక ముడిచారు. జీవీ ఆంజనేయులుకు ప్రజాభిమానం లేదు. గ్రామాల్లో అలజడి సృష్టించాలని టీడీపీ కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నేతలది నీచమైన సంస్కృతి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

## వినాయక స్వామి వారి దేవస్థానంలో ధర్మకర్తలు మండల సమావేశం



కాణిపాకం, జూలై 27, మనం న్యూస్ : శ్రీ స్వామి వారి దేవస్థానం ఈరోజు తేదీ -27-07-2023 న కార్యనిర్వాహణధికారి కార్యాలయం మీటింగ్ హాల్ నందు ఈరోజు ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం నందు స్థానిక శాసనసభ్యులు ఎం.ఎస్. బాబు, మరియు దేవస్థానం చైర్మన్ మోహన్‌రెడ్డి, మరియు కార్యనిర్వాహణాధికారి వెంకటేశు, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం నందు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై జరిగిన చర్చించారు, ఇటీవల 18 ఎకరాల 60 సెంట్లు భూమిని ప్రభుత్వం దేవస్థానానికి అందజేయడం జరిగింది, ఆభూమిలో స్వామివారి పెద్దరాతి విగ్రహాలను ఏర్పాటుచేసి పార్కులు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు, 2023 వార్షిక బ్రహ్మోత్సవాలు పనులను శరవేగంగా పనులు ప్రారంభించి పూర్తిచేయాలని సూచించారు, టిటిడి బోర్డు సభ్యులు శ్రీమురం శెట్టి రాములు, అఖిలభారత గణేష్ దీక్ష సేవ ట్రస్ట్‌కి దేవస్థానం వారు 20 సెంట్లు భూమిని కేటాయిస్తే దానిలో గణేష్ దీక్ష భక్తులకు వారికి వసతి సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలిపారు, దానికి బోర్డు సభ్యులు ఆమోదం తెలిపారు, ఇంకా వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నరసింహుల శెట్టి, మారుతీశ్వరరావు, కాంతమ్మ, సుబ్బ లక్ష్మమ్మ, టిటిడి బోర్డు సభ్యులు మురం శెట్టి రాములు, ఎక్స్అఫ్సియో సభ్యులు సోమశేఖర్ గురుకుల్, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, హేమమాలిని, పర్యవేక్షకులు రవి, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో ఆర్చరీ అంతర్జాతీయ విజేతకు ఘన సన్మానం




శ్రీసిటీ, జూలై 27,మనం న్యూస్: ప్రపంచ ఆర్చరీ పోటీల్లో అండర్ 18 గ్రూప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన గణేష్ మణిరత్నం (17) ను గురువారం శ్రీసిటీలో ఘనంగా సన్మానించారు. నాయుడుపేటకు చెందిన హరిప్రసాద్, సుప్రియ దంపతుల కుమారుడు గణేష్ ఇటీవల ఐర్లాండ్‌లో జరిగిన ప్రపంచ పోటీల్లో మెడల్ సాధించాడు. ఈ ఘనతకు గుర్తింపుగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి విజేత గణేష్ ను శ్రీసిటీకి పిలిపించి ప్రత్యేకంగా సన్మానించారు. గురువారం సాయంత్రం శ్రీసిటీలో ఫైర్ సేఫ్టీ సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఏపీ విజిలెన్సు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ ఎ.రవి శంకర్ (ఐపిఎస్), ఇతర పోలీసు అధికారుల సమక్షంలో రవీంద్ర సన్నారెడ్డి విలువిద్య విజేతను పుష్పగుచ్ఛము, శాలువాతో సత్కరించి 11,111 రూపాయలు నగదు బహుమతి అందచేశారు.అతి చిన్న వయస్సులో అరుదైన క్రీడ ఆర్చరీలో పలు పథకాలు సాధించిన గణేష్ క్రీడాసక్తిని శ్రీసిటీ ఎండీ ఈ సందర్భంగా కొనియాడారు. ఆర్థిక స్తోమత అంతగా లేకున్నా కుమారుని ఆసక్తిని గమనించి తగు ప్రోత్సాహం అందిస్తున్న గణేష్ తండ్రిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మరింత కృషి చేసి భవిష్యత్తులో భారత్ కు ఒలింపిక్ మెడల్ తీసుకురావాలంటూ విద్యార్థిని దీవించారు. పోలీసులు, క్రీడలకు మంచి అవినాభావ సంబంధం ఉందన్న ఆయన, పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో ఈ సన్మానం జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు శ్రీసిటీ పరిశ్రమల ప్రతినిధులు విజేత గణేష్ కు తమ అభినందనలు తెలియజేశారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ తన కుమారుడికి ఘన సన్మానం చేయడం పట్ల శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డికి గణేష్ తండ్రి హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోనే ప్రముఖ పారిశ్రామిక కేంద్రంలో తన కుమారుడికి ఈ తరహా గౌరవం దక్కడం తమకు గర్వంగా ఉందని చెప్పారు.

## టీడీపీ తమ్ముళ్లకు పేదలంటే ఎందుకు అంత ద్వేషం

- కరోనా సమయంలో కర్నూల్ టీడీపీ తమ్ముళ్లు ఎక్కడున్నారు
- కరోనా సమయంలో కర్నూలు ప్రజల కోసం ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లు, ఆక్సిజన్ సిలిండర్లు,
- నిత్యవసర సరుకులు ఇచ్చి ప్రజలకు అందుబాటులో ఉన్నాం.
- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమమే లక్ష్యంగా ఇంటింటికీ వైస్సార్సీపీ ప్రభుత్వం
- సర్టిఫికెట్లు, మీ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతి సచివాలయంలో ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తుంది
- కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్




కర్నూలు సిటీ, జూలై, 27, మనం న్యూస్ : జగనన్న సురక్షతో సత్వర పరిష్కారం, జగనన్న సురక్ష కార్యక్రమంలో వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే ఇన్కమ్, క్యాస్ట్, మ్యారేజ్ సర్టిఫికెట్లు, ఆరోగ్య శ్రీ కార్డు, రేషన్ కార్డు, లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ వార్డ్ కార్పొరేటర్లు నాయకులు. కర్నూలు నగరం లోని 10వ వార్డ్, 22వ వార్డ్,45వ వార్డ్ పరిధిలోని ఉన్న 25వ,56, 57వ, 116,117,118వ సచివాలయలలో నిర్వహించబడిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్ మోహన్ రెడ్డి, ప్రజలకు మరింత చేరువుగా వారి కష్టాన్ని తీర్చుటకు సచివాలయలను పెట్టిన 100కి 95 శాతం పూర్తి అవుతున్న ఇంకా ఆపేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు, సర్టిఫికేట్‌లు అందని వారికి మరింత మంచిని చేయాలనే లక్ష్యంతో సచివాలయంకి లబ్ధిదారులు వారి సమస్యలు చెప్పుకోలేని ఇంకా ఉన్నారేమో అని గ్రహించి ప్రజలకు మరింత చేరువ చేయాలనే ధ్యేయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అని పేర్కొన్నారు. అలాగే ఎన్నికలు ముందు వస్తున్నా సందర్భంగా నియోజకవర్గంలోని కొందరు ఏనాడూ లేని విధంగా ప్రజలపై ప్రేమ చుప్పించే నాటకాలు పెద్దయ్య చిన్నయ్య చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు మా భవిష్యత్తు గ్యారెంటీ మీ భవిష్యత్తు గ్యారంటీ అనే నినాదాలతో ప్రజల్లో వస్తున్న వారికి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే గారు అన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇన్కమ్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, వైస్సార్ ఆరోగ్య శ్రీ, రైస్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఫ్యామిలీ సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వార్డ్ ఇంచార్జిలు, స్పెషల్ ఆఫీసర్, సచివాలయం సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు, పార్టీ ముఖ్య నాయకులు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీలోకి చేరిన టిడిపి మాజీ యూత్ అధ్యక్షుడు



శాంతిపురం, జూలై 27, మనం న్యూస్: శాంతిపురం మండలంలో తెలుగుదేశం పార్టీలో మాజీ తెలుగు యువత అధ్యక్షుడిగా కొనసాగిన వి.కేశవ మరియు కెనమాకులపల్లి గ్రామపంచాయతీ గత స్థానిక సంస్థల్లో ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన జీ రమేష్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. బుధవారం మంత్రి కుప్పం పర్యటనలో ఉండగా వారు ఇరువురు ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి, కెనమాకులపల్లి సర్పంచ్ ఏవి జయరాం, మండల కన్వీనర్ బులెట్ దండపాణి, నేతలు జగదీష్,లతో కలిసి వెళ్లి మంత్రి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి వారిని మంత్రి కి పరిచయం చేశారు. ఈ సందర్భంగా వైసీపీలో చేరిన మాజీ టిడిపి యువత వి. కేశవ, జి రమేష్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంక్షేమ సేవా పథకాలు పారదర్శకంగా అందిస్తూ జనరంజక పాలన సాగిస్తున్నారని అందుకే తాము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించు కున్నామన్నారు.

## పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రం పరిశీలన




రామకుప్పం, జూలై 27, మనం న్యూస్ : మండల కేంద్రమైన రామకుప్పంలో గురువారం బి.జె.పి నేతలు ప్రధానమంత్రి రైతు సమృద్ధి కేంద్రాన్ని పరిశీలించారు భారతీయ జన తాపార్టీ ప్రధాని మోడీ ప్రభుత్వం రైతులకు రసాయన ఎరువులు క్రిమి సంహారక మందులు వ్యవసాయ పెట్టుబడికోసం పి.ఎం కిసాన్ డబ్బులు వ్యవసాయ పనిముట్లు వంటిపై సబ్సిడీ ఇస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా బి.జె.పి ప్రధాన కార్యదర్శి రాజాసింహ, మండల అధ్యక్షుడు బి. వెంకటేష్ అమరనారాయణరెడ్డి మండల జిల్లా యువమోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ సేవలువినియోగించుకోండి

పాకాల, జూలై 27, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మద్యం అమ్మకాల డిజిటల్ సేవలు వినియోగించు కోవాలని మద్యం ప్రియులను చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్ పెక్టర్ రామకృష్ణ శాస్త్రి కోరారు. చిత్తూరు జిల్లా ప్రోహిభిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ దయాసాగర్ మరియు చిత్తూరు మద్యం డిపో ఇన్స్ పెక్టర్ లక్ష్మణ రావు ఆదేశాల మేరకు గురువారం నేంద్ర గుంట,పాకాల పట్టణం లో గల ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మద్యం నియంత్రణ కోసం ఈ డిజిటల్ ప్రక్రియ ద్వారా అరికట్టేందుకు ఆస్కారం వుంటుందన్నారు. బాటిల్ టు బాటిల్ తనిఖీ చేయడంవల్ల సంబంధిత సిబ్బంది ఎలాంటి పొరపాటు చేయడానికి ఆస్కారం ఉండదన్నారు. ఆన్లైన్ యాప్ ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో ఆయనతో పాటు వెరిఫికేషన్ఆఫీసర్నాగరాజు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టండి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి

కర్నూలు, జూలై, 27, మనం న్యూస్ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల పురోగతి, ఆరోగ్యం, విద్య, ఆడుదాం ఆంధ్ర తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యానికి సంబంధించి నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ సర్వేలో 83 శాతం పురోగతి సాధించారని 100 శాతం పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కి సంబంధించి స్క్రీనింగ్ చేసి రక్తహీనతతో ఉన్న గర్భవతులను గుర్తించిన తగిన ట్రీట్మెంట్ ఫ్యామిలీ డాక్టర్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామాలలో ప్రజలు త్రాగుతున్న మంచి నీరు ఏ విధంగా ఉన్నాయో చూడాలన్నారు. వర్షాలు ఎక్కువ పడుతున్నందున సీజనల్ వ్యాధులు ఎక్కువ వచ్చే అవకాశం ఉందని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా కేసులు ఎక్కువ నమోదు అవుతున్నాయని అందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ఏఎన్ఎమ్‌లు నీటినిల్వఉన్న ప్రదేశాలు శానిటేషన్ సరిగ్గా లేని ప్రదేశాలను ఫోటోలు తీసి వెక్టార్ కంట్రోల్ హైజిన్ యాప్ నందు అప్లోడ్ చేసిన వాటిని పంచాయతీ సెక్రటరీలు, మున్సిపల్ అధికారులు త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ అంశానికి సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్ష కూడా నిర్వ హించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. నాడు నేడు కింద నిర్మిస్తున్న పీహెచ్సీ సెంటర్లను సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న యుపిహెచ్సి సెంటర్ల నిర్మాణ పనులను సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలన్నారు. ఎన్హెచ్ఎం నియామకాలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. నేషనల్ డి వార్మింగ్ డే ఆగస్ట్ 10 వ తారీకు ఉందని ఎంపిడిఓలు, డీఈఓలు తగిన చర్యలు తీసుకునే విధంగా చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఆడుదాం ఆంధ్రాకు సంబంధించి అక్టోబర్ 2వ తేదీన ముఖ్యమంత్రి వర్యులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని, ఈ క్రీడలను అక్టోబర్ 2వ తేది నుండి 46 రోజుల వరకు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని ఇందులో మొత్తము 2.99 లక్షల మ్యాచులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆడుదాం ఆంధ్రాలో సచివాలయాల వారీగా క్రికెట్, వాలీ బాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్నారు. ఈ క్రీడలలో పాల్గొనడానికి 17 సంవత్సరాల పైబడి ఉండాలని, ఈ క్రీడలను గ్రామ/వార్డు సచివాలయం, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఐదు విభాగాలుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మ్యాచ్ జరగాల్సిన స్థలాలను పాఠశాలలో ఉన్న మైదానంలో గుర్తించాలని అదే విధంగా జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి జిలాలకు రోజువారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని గత వీడియో కాన్ఫరెన్స్‌లో చెప్పడం జరిగిందని అయితే కొన్ని జిల్లాలు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తున్నారని, కొన్ని జిల్లాలు మాత్రం వెనకబడి ఉన్నారని పురోగతి సాధించాలని అన్నారు. పూర్తైన భవనాలను గ్రామ సచివాలయలు అయితే ఎంపిడిఓలకు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు అయితే పిహెచ్‌సిలోని మెడికల్ ఆఫీసర్‌కు, రైతు భరోసా కేంద్రాలు అయితే మండల వ్యవసాయ శాఖ అధికారులకు అప్పగించాలని గత వీడియో కాన్ఫరెన్స్‌లో చెప్పడం జరిగిందని ఇంకా సంబంధిత అధికారులకు అప్పగించాల్సిన భవనాలు పెండింగ్లో ఉన్నాయని వారికి అప్పగించిన తర్వాత వారి నుండి హ్యాండెడ్ ఓవర్ సర్టిఫికెట్ తప్పకుండా తీసుకోవాలని ఈ ప్రక్రియ జులై 31వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌లకు సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలకు ఇచ్చిన గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో త్వరితగతిన పనులు చేయించేలా చూడాలని అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా శాఖకి సంబంధించి గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా నాడు-నేడు క్రింద చేపడుతున్న అదనపు తరగతి గదుల పనులను, పెయింటింగ్, త్రాగునీరు, చిన్న చిన్న మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా.జి.సజన, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం

- మోడి పాలనలో రైతుకు తక్కువ ధరకే ఎరువులు
- 14 వ విడత పిఎం కిసాన్ నిధులు విడుదల
- బీజేపీ మండలాధ్యక్షుడు ప్రసాద్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మహేష్



హోలగుంద, జూలై 27, మనం న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ గురువారం నాడు దేశంలోని 1,25,000 ప్రధానమంత్రి కిసాన్ సమద్ధి కేంద్రాలను ఈరోజు జాతికి అంకితం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు . ప్రసాద్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ, బిజెపి హయాంలో రైతులకు తక్కువ ధరకే డిఏపి, యూరియా, ఎరువులను ఇవ్వడం జరుగుతుందని, మార్కెట్లో యూరియా ధర రూ. 2270 రూపాయలు ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ 2003.50 పైసలు ఈరోజు రైతుకు మార్కెట్లో 266.50 రూపాయలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అలాగే ప్రధాన మంత్రి కిసాన్ స్కీం క్రింద 14 వ విడత గ రైతుల అకౌంట్లో 2000 రూపాయలు జమ చేయడం జరిగినది. ఈ సందర్భంగా హెగుంద మండలంలోని ప్రధానమంత్రి కిసాన్ సమద్ధి కేంద్రంలో 100 మంది పైగా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెగుంద మండలానికి చెందిన బిజెపి నాయకులు,నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిదానంద,మండలాధ్యక్షుడు ప్రసాద్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మహేష్,బీజేవైఎం సభ్యుడు బసవ, మండల ప్రధాన కార్యదర్శి ఉల్లిగన్న తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది.

## గడప గడపలో అనూహ్య స్పందన

- అర్హుల ఇంటికి సంక్షేమ పథకాలు
- జగనన్న సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్



కర్నూలు సిటీ, జూలై, 27, మనం న్యూస్ : ఉదయం వర్షంలోను కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 11వ వార్డ్ 27వ సచివాలయం పరిధిలో ఉన్న ఖడక్పురా వీధుల్లో నిర్వహించారు. పేదల ఆర్థికాభివద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ అన్నారు. స్థానిక 11వ వార్డులో మున్సిపల్, సచివాలయ సిబ్బంది, స్థానిక వార్డ్ నాయకులతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఖడక్ పురా, దిల్ బహార్ లస్సి, కేసుమియ్య సాహెబ్ స్కూల్ వీధుల్లో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ ఆర్థికాభివద్ధితోనే పేదల బతుకులు మారుతాయని చెప్పారు. ఈ ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి మేలు చేసేలా పథకాలు తీసుకొచ్చి పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ కార్పొరేటర్ ఫరాజ్ ఖాన్, పార్టీ ముఖ్యనాయకులు నూరుల్లా ఖాద్రి సాహెబ్, ఫైసల్ ఖాన్, జుబైర్, దావూద్, షబ్బీర్, ఉదయ్ గారు, కరీం, సోహైల్, కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన రీ సర్వే చేయండి

- ఆగస్టు 31 లోపల రీసర్వే పూర్తి చేయండి
- జి. సాయి ప్రసాద్ సిసిఎల్ఏ



కర్నూలు సిటీ, జూలై, 27, మనం న్యూస్ : ఈ మధ్యాహ్నం సీ.సీ.ఎల్.ఏ వారి కార్యాలయం నుండి జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో శ్రీసాయి ప్రసాద్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ఆగస్టు 31 లోపల రీసర్వే పూర్తి చేస్తామని మనం హామీ ఇచ్చాం. ఆ మేరకు నాణ్యతతో రీసర్వే పనులు పూర్తి చేయాలని సాయి ప్రసాద్ అన్ని జిల్లా కలెక్టర్లకు సమావేశంలో తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సాయి ప్రసాద్ మాట్లాడుతూ జేసీ లాగిన్ లోకి బల్క్ సిగ్నేచర్ అవకాశాన్ని త్వరలో కల్పిస్తామని తెలిపారు. ఆర్డీవో స్థాయి నుంచి వీఆర్వో స్థాయి వరకు ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేస్తూ రీసర్వేని ప్రతి రోజు చేయవలసిన కార్యక్రమంగా భావించి దీనిని మానిటర్ చేసుకుంటూ నాణ్యతతో రీసర్వేని పూర్తి చేయాలని కోరారు. మన రాష్ట్రంలో దాదాపు 3500 ఓవర్లు పనిచేస్తున్నాయి. ప్రతి గ్రామానికి రెండు రోవర్లు చొప్పున పని చేయించుకుని త్వరగా పూర్తి చేయాలి. జిల్లాలలో ఇంకా రోవర్లు అవసరం ఉన్నట్లయితే వారి కోరిక మేరకు రోవర్లు పంపగలమని తెలిపారు. రాష్ట్రంలో ఇంకా 15 లక్షల రీ సర్వేరాళ్లు పాతవలసినవి మిగిలిపోయి ఉన్నాయి. కావున వెంటనే పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ పనులకు గాను మీకు కేటాయించవలసిన పైకము వెంటనే ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. రైతుల పొలాలు, ప్రభుత్వ భూములు సరియైన కొలతలతోనే ఉంటాయి ఆ విషయంలో ఎక్కువ శ్రమ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. కావున ఆఖరి ఆర్.ఓ. ఆర్ త్వరగా పూర్తి చేసి బి.హెచ్. పి లు తయారు చేయాలని ఆదేశించారు. ఒక ప్రదేశంలో ఉన్న పొలాల సర్వే నంబర్లను వేరే ప్రదేశం సర్వే నంబర్లోకి మార్చకూడదు అని తెలిపారు. ఏ.పీ.ఐ.ఐ.సీ వారికి కేటాయించవలసిన భూములను వెంటనే సర్వే చేసి వారికి అప్పగించ వలసిందిగా శ్రీ సాయి ప్రసాద్ కోరారు. జగన్ అన్నకు చెబుదాం – స్పం దన కార్యక్రమంలో తహసిల్దారులు చాలా బాగా అర్జీలు పరిష్కరిస్తున్నా రు. వస్తున్న అర్జీలను చాకచక్యంగా పరిష్కరించాలని ఎటువంటి అసంతప్తికి చోటు లేకుండా చేయాలని, విజయవాడ జె.కే.సీ నుంచి అర్జి దారునికిఫోన్ వెళ్ళినప్పుడు అతను సంతోషకరమైన సమాధానం చెప్పే విధంగా మీ వివరణ ఉండాలని తెలిపారు. రీసర్వేని మనకు ఇచ్చిన సమయంలో పూర్తి చేసి ముఖ్యమంత్రి దగ్గర మన్నలు పొందే విధంగా మీ చర్యలు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ సెక్రటరీ టు సిసిఎల్‌ఏ ఇంతియాజ్, సిసిఎల్‌ఏ అధికారులు ,అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. కర్నూలు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ నాగేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు మొదలగు అధికారులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు పటిష్ట చర్యలు

నంద్యాల ప్రతినిధి, జూలై 27, మనం న్యూస్ : నంద్యాల జిల్లాలోని ఎస్.పి.వై. ఆగ్రో ఇండస్ట్రీస్, నందిగ్రైన్స్ డెరివేటివ్స్, నంది మిల్క్ డైరీ పరిశ్రమలు బయటికి వదిలే రసాయన వ్యర్థాలు మరియు పట్టణ మురుగు నీరు కుందూ నదిలో కలవడం వలన బనగానపల్లె నియోజకవర్గంలోని నదీ పరివాహక ప్రాంతాలలోని చేపలు మత్స్యువాత పడిన విషయం విదితమే. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టరు జిల్లా స్థాయి ఉన్నత అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించి ఉన్నారు. ఈ మేరకు కమిటీ సభ్యులైన కాలుష్య నియంత్రణ పర్యావరణ ఇంజనీర్, నంద్యాల మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్, డోన్ ఆర్డిఓ, బనగానపల్లి ఎస్ఆర్బిసి ఈఈ, కేసి కెనాల్ ఈఈలు సంబంధిత గ్రామాలలో క్షేత్ర స్థాయిలో విస్తతంగా పర్యటించి గ్రామ ప్రజలతో ముచ్చటించడంతో పాటు నీటి నమూనాలను సేకరించారు. సేకరించిన నీటి నమూనాలను నందిగ్రైన్స్ డెరివేటివ్స్, నంది మిల్క్ డైరీ పరిశ్రమలకు సంబంధించి జోనల్ కార్యాలయం, ఎ.పి.పి.సి.బి. కర్నూలు వారికి ఎస్.పి.వై. ఆగ్రో ఇండస్ట్రీస్ కు సంబంధించి ఎపి.పి.సి.బి కేంద్రీయ కార్యాలయం విజయవాడ వారికి పరీక్షల నిమిత్తం పంపించారు.నీటి నమూనాలలో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ బయో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్, డిజాల్వడ్ ఆక్సిజన్ పరిమాణాలు అధిక స్థాయిలో ఉన్నట్లు సంబంధిత ల్యాబ్‌లు నివేదికలు వెల్లడించాయి. సంబంధిత గ్రామాల ప్రజలు కూడా ఈ పరిశ్రమల వ్యర్థాలు బయటికి వదలవడం వలన త్రాసనీరు కలుషితం కావటంతో పాటు, నీరు దుర్వాసన రావడం, శరీరం మీద దురదలు తదితర చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నట్లు వెల్లడించారు. పరిశ్రమలు వెదజల్లో వ్యర్థ పదార్థాలపై నిర్ణయం తీసుకొని ఆమేరకు చర్యలు తీసుకొనేలా జిల్లా కలెక్టరు ద్వారా కేంద్రీయ కార్యాల యం, కాలుష్యనియంత్రణ మండలి, విజయవాడ వారికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని కాలుష్య నియంత్రణ పర్యావరణ ఇంజనీర్ ము ని ప్రసాద్ వెల్లడించారు.

**డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా కలెక్టర్, నంద్యాల**

బనగానపల్లి నియోజకవర్గంలోని కుందు నది పరీవాహక ప్రాంతాల్లో పరిశ్రమలు వెదజల్లే రసాయన వ్యర్థాల వల్ల చేపలు మత్స్యువాత పడ్డ విషయంపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. సేకరించిన నీటి నమూనాలల్యాబ్ రిపోర్టులు, కమిటీ సూచించిన నివేదికలతో తదుపరిచర్యల నిమిత్తం కేంద్రీయ కార్యాలయం, కాలుష్యని యంత్రణ మండలి, విజయవాడ వారికి ప్రతి పాదనలు పంపిం చడం జరిగింది.



**వై.మునిప్రసాద్, పర్యావరణ ఇంజనీర్, ఎ.పి.పి.సి.బి**

వ్యర్థ పదార్థాలు బయటికి వదిలే పరిశ్రమ కులను తనిఖీ చేయడం జరిగినది. నిబంధనల మేరకు వ్యర్థ పదార్థాలను వాటిని శుద్ధిచేసే కర్మాగారాలను నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని సూచించడం జరిగినది. రసాయన వ్యర్థాలనుకుందూ నదిలో కలపడం గమ నించడం జరిగినది. వీటిపై వచ్చినల్యాబ్ రిపోర్టులను ఉన్నత అధికారుల కార్యాలయాలకు తదుపరి చర్యలు నిమిత్తంపంపడం జరిగింది.

**రవి చంద్రారెడ్డి, మునిసిపల్ కమీషనర్, నంద్యాల**

నంద్యాల పట్టణంలో దాదాపు 5 లక్షల జనాభా నివాసం ఉంటున్నారు. ఇందుకు తగ్గ భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ జిల్లాలో ఏర్పాటు కాలేదు. మురుగు నీరు అంతా కాలువల ద్వారా కుందూ నదిలో ప్రవేశించి నీటి కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఇందుకు సంబంధించి మురుగునీరుశుద్ధి కర్మాగారాల నిర్మాణ నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగినది. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. ఎవి.రాఘవరెడ్డి, జాయింట్ డైరెక్టర్, మత్స్యశాఖ పరిశ్రమలు వెదజల్లే వ్యర్థాలు కుందూ నదిలో అధిక మోతాదులో కలవడం వల్ల క్రింది ప్రాంతాలైన కోవెలకుంట్ల, భీమునిపాడు, క్రిష్టిపాడు గ్రామాలలో చేపలు ఆక్సిజన్ అందక మత్స్యువాత పడ్డాయి. నదిపై భాగం ప్రాంతాలైన మద్దూరు, వల్లంపాడు, తెల్లపురి గ్రామాలలో ఎలాంటి చేపలు చనిపోలేదని మత్స్య కారులు వివరించారు. నంద్యాల కుందూనదీ బ్రిడ్జి భాగంలో చనిపోయిన చేపలు పెకి తేలి ప్రవాహానికి కొట్టుకొని సంబంధిత దిగువ ప్రాంతాలలో నిక్షిప్తమైన్నట్లు గుర్తించారు.

## వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం

- సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని

నందికొట్కూరు టౌన్, జూలై 27, (మనం న్యూస్) : వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఈ నెల 30 న ప్రపంచ దినోత్సవముపై మండల్ లీగల్ సర్వీస్ కమిటీ అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. సమావేశంలో జడ్జి ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత తీవ్రమైన సమస్య వ్యక్తుల అక్రమ రవాణా అనిదీ న్ని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తాసిల్దార్ రాజశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కర్, ఐసిడిఎస్ కోటేశ్వరమ్మ,లేబర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,మెప్మా శాంత కుమారి, బార్ అసోసియేషన్ సెక్రటరీ శరభయ్య, అడ్వకేట్ రియాజ్, సోషల్ వర్కర్



శోభరాణి, పారాలీగల్ వాలంటరీ సిరిగిరి అనిల్ కుమార్, బొల్లె ద్దుల చిన్న రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల కోసం పోరాటం చేయాలి




కర్నూలు సిటీ, జూలై, 27, మనం న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి సమావేశం స్థానిక పార్టీ కార్యాలయం నందు సమావేశం జరిగింది ఈ సమావేశం కి సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఖాజా హుస్సేన్ అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశంముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులుకే జగన్నాథ్ పాల్గొని మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఉన్న టువంటి నిరుపేదలకు సొంత ఇంటి కలవరిదాకా భారత కమ్యూనిస్టు పార్టీ నగరనాయకత్వం పోరాటం చేస్తూనే ఉండాలని రాష్ట్రంలో ఉన్న టువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వదిలేసి నిర్మాణం పూర్తయిన టిడికో పిల్లను పట్టించుకోకుండా ప్రజల్ని మోసం చేసే విధంగా కర్నూలు నగరానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి రుద్రవరం దగ్గర పేదలకు పట్టాలు ఇచ్చి ఇప్పటిదాకా వాటి గురించి మాట్లాడినటువంటి దాఖలాలు లేదని కావున పేదలందరూ ఏకమై సొంతిల్లు కల నెరవేరే దాకా భారత కమ్యూనిస్టు పార్టీ జెండా పట్టుకుని ముందుకు కదలాలని సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని సమావేశంలో పాల్గొన్న వారి నిర్దేశించి ఆయన మాట్లాడారు దాదాపుగా నిర్మాణ దశలో ఉన్నటువంటి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్న 18 800 ఇండ్లు ఉన్నప్పటికీ వాటి గురించి అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆలోచించిన దాఖలాలు లేవని అవసరం అయితే పేదలనంతరి సమీకరించి తిడుకో గహాలను స్వాధీన పరుస్తావని వారి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకష్ణారెడ్డి సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు మహేష్ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు గిడ్డమ్మ బీసన్న నల్లన్న సోమన్న కుమార్ అమీనాభి ఏ ఐ టి యు సి నగర డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు శాఖ కార్యదర్శి రమేష్ కాజా బాషా మున్ని శశికళ విజయ మరియు నగర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి 11వ వర్ధంతి



గోనెగండ్ల, జూలై 27, (మనం న్యూస్) : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డా బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గోనెగండ్ల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కన్వీనర్ నజీర్ సాబ్, గాజులదిన్నె హనుమంతు, తిరుపతయ్య నాయుడు, పూజారి చంద్రశేఖర్, శ్రీధర్ నాయుడు, రంగస్వామి నాయుడుల ఆధ్వర్యంలో 11వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచితనానికి మానవత్వానికి మారుపేరుగా తన రాజకీయంలో మచ్చలేని నాయకుడుగా ఏలిన మహానీయుడు ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివద్ధిలో తనదైన ముద్రవేసి కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చిన ప్రజానాయకుడు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి రాజకీయరంగంలో ఆయనకు ఆయనే సాటి అనిపించేలా రాజకీయం చేసిన రాజకీయ నాయకులు స్వర్గీయ బివి మోహన్ రెడ్డి 11వ వర్ధంతిని జరుపుకుంటున్నామని, ఎన్ని సంవత్సరాలు గడిచిన ప్రజల మదిలో మీ జ్ఞాపకాలు మీరు పదిలం ఉంటారని, మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్ నాయుడు, ఎర్రబాడు శ్రీను, సంజన్న, నూరమ్మద్, అచ్చుగట్ల ఫక్రుద్దీన్,అడ్వకేట్ పోలకల్ వెంకటేశ్వర్లు, కులుమాల రాముడు, చాంద్ భాష, పెద్దమరివీడు అబ్దుల్, కొత్తింటి ఫక్రుద్దీన్, రంజాన్, మునిస్వామి,చంద్ర, మదీన కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



నందికొట్కూరు టౌన్, జూలై 27, (మనం న్యూస్) : దేశంలోని రైతాంగం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 125,000 ప్రధానమంత్రి కిసాన్ సమది కేంద్రాలను దేశానికి అంకితం చేశారని కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ జోనల్ మేనేజర్ గోవిందరావు తెలిపారు. గురువారం పట్టణంలోని స్థానిక గ్రోమర్ న్యూట్రి క్లినిక్ నందు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ జోనల్ మేనేజర్ గోవిందరావు మాట్లాడుతూ రైతులకు ప్రయోజనకరమైన సల్ఫర్ కోటెడ్ యూరియా ఎరువులను దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆవిష్కరించి అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. అంతేకాకుండా పిఎం కిసాన్ నిధులను 14వ విడత నిధులు పంపిణీలో భాగంగా 8.5 కోట్ల రైతులకు 17,500 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో నేరుగా జమ చేసిన పరిస్థితి నేడు దేశంలో కొనసాగుతుందన్నారు.కోరమాండల్ సంస్థ ప్రతినిధులు రాష్ట్రంలో ఏర్పాటుచేసిన 4200 పిఎంకెఎస్కే కేంద్రాలలో ప్రధాని మోడీ ప్రసంగ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని రైతుల కొరకు ప్రదర్శించమని తెలిపారు. అనంతరం వారు రైతులకు సుస్థిర వ్యవసాయం సమగ్ర పోషక యజమాన్యం గురించి రైతులకు వివరించారు. పిఎం కిసాన్ సమది కేంద్రాల ద్వారా భూసార పరీక్షలు విస్తరణ సేవలను రైతుల సద్విని చేసుకోవాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు మరియు న్యూట్రి క్లినిక్ ప్రతినిధులు ఉదయ్ కుమార్, ఎండిటి అబ్దుల్ కరీం, రైతులు పాల్గొన్నారు.

# అందుకే సంజూ శాంసన్‌ను తీసుకోలేదు: రోహిత్ శర్మ



బ్రిడ్జ్‌టౌన్: వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో టీమిండియా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ నిర్ణయం తీసుకోవడానికి బలమైన కారణం ఏం లేదని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. జట్టుగా విభిన్నంగా ప్రయత్నిద్దామనే ఛేజింగ్‌కు మొగ్గు చూపానని తెలిపాడు. వరల్ కప్ నేపథ్యంలో ఎలాంటి సందేహాలు లేకుండా టీమ్ కాంబినేషన్ ఎంచుకోవాలనుకుం టున్నామని తెలిపాడు. ప్రపంచకప్ కోసం ఆటగాళ్ల సత్తాను పరీక్షిస్తామని, ఈ క్రమంలో ఫలితాలపై అస్సలు రాజీపడని చెప్పాడు. ఓవైపు ప్రయోగాలు చేస్తూనే మరోవైపు విజయాల కోసం కృషి చేస్తామని తెలిపాడు. మూడు ఫార్మాట్లలో ఆడే ఆటగాళ్లు పరిస్థితులను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. విండీస్‌తో సిరీస్‌లో తాము అనుకున్న ఫలితాన్ని అందుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశాడు. నలుగురు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగుతున్నామని చెప్పిన రోహిత్.. ఈ క్రమంలోనే అక్షర్ పటేల్ను తీసుకోలేదన్నాడు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం సంజూ శాంసన్ను పక్కన పెట్టాల్సి వచ్చిందన్నాడు. అక్షర్ పటేల్‌కు బదులు శార్దూల్ ఠాకూర్ జట్టులోకి వచ్చాడు. గాయంతో జట్టుకు దూరమైన మహమ్మద్ సిరాజ్ స్థానంలో ముకేష్ కుమార్ అరంగేట్రం చేయగా.. ఉమ్రాన్ మాలిక్ రీఎంట్రీ ఇచ్చాడు.ప్రతీ సిరీస్ ముఖ్యమైనేదనని, ప్రతీ మ్యాచ్, సిరీస్ గెలవాల్సిందేనని వెస్టిండీస్ కెప్టెన్ షై హోప్ అన్నాడు. టాప్ ట్రీ గెలిచే అవకాశం తమకు దక్కిందని, తమ జట్టులో క్వాలిటీ స్పిన్నర్లు ఉన్నారని తెలిపాడు. సరైన ప్రదేశాల్లో బౌలింగ్ చేయడమే తమ లక్ష్యమని, తమ అవకాశాలను అందిపుచ్చుకుంటామని తెలిపాడు.గతంలో కొన్ని అవకాశాలను తాము చేజార్చుకున్నామని, సమిష్టి ప్రదర్శన చేస్తే విజయం సాధించవచ్చన్నాడు. భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచి విజయాన్నందకుంటామని ధీమా వ్యక్తం చేశాడు. ఒషానే థామస్, అల్జారీ జోసెఫ్, కెవిన్, కీసీ కార్టీ ఈ మ్యాచ్కు దూరమయ్యారని తెలిపాడు.

### తుది జట్లు:

భారత్: రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్, ఉమ్రాన్ మాలిక్, ముకేష్ కుమార్

**వెస్టిండీస్:** షై హోప్, కైల్ మేయర్స్, బ్రాండన్ కింగ్, అలిక్ అథంజే, షిమ్రాన్ హెట్మెర్, రోవ్మన్ పోవెల్, రోమారియో షెఫెర్డ్, యాన్నిక్ కరయ్యా, డొమినిక్ డ్రేక్స్, జైడన్ సీల్స్, గుడకేశ్ మోతీ

# వరల్డ్ కప్ షెడ్యూల్‌లో మార్పులు నిజమే

### భారత్, పాకిస్థాన్ మ్యాచ్ సంగతి..? : జై షా

వన్డే వరల్ కప్‌లో చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ మ్యాచ్ తేదీ మారనుందనే వార్తలు రెండు రోజులుగా ఆన్లైన్లో వైరల్ అవుతున్నాయి. అదే జరిగితే పెద్ద మొత్తంలో నష్టపోతామంటూ చాలామంది ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో.. వరల్ కప్ షెడ్యూల్లో మార్పులు నిజమేనని భారత క్రికెట్ బోర్డు సెక్రటరీ జై షా అన్నాడు. షెడ్యూల్ మార్చాలంటూ రెండు, మూడు బోర్డుల నుంచి అభ్యర్థనలు వచ్చాయని, త్వరలోనే తేదీల మార్పు గురించి వెల్లడిస్తామని అతను తెలిపాడు. అయితే.. భారత్, పాకిస్థాన్, మ్యాచ్ గురించి మాత్రం జై షా ప్రస్తావించకపోవడం గమనార్హం. 'మ్యాచ్ తేదీలు మార్చాలంటూ మాకు రెండు, మూడు బోర్డుల నుంచి వినతులు వచ్చాయి. అయితే.. అవి భారత్, పాకిస్థాన్ మ్యాచ్కి సంబంధించినవి కావు' అని జై షా స్పష్టం చేశాడు. దాంతో, దాయాదుల పోరు గురించి చెప్తారని ఎంతో ఆశించిన అభిమానులు ఒకింత నిరాశకు గురయ్యారు.

### అదే రోజు నవరాత్రులు

భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే అభిమానుల్లో ఎక్కడలేని ఆసక్తి ఉంటుంది. వరల్ కప్ లాంటి మెగా టోర్నీల్లో అయితే ఈ మ్యాచ్కు ఉండే క్రేజే వేరు. ఈ ఏడాది వరల్ కప్ టీమిండియా, పాక్ హై ఓల్టేజీ మ్యాచ్ షెడ్యూల్ ప్రకారం అహ్మదాబాద్‌లో అక్టోబర్ 15న జరగాల్సి ఉంది. అయితే.. అదే రోజు దేవీ నవరాత్రులు మొదలవ్వనున్నాయి. దాంతో, వేలాది మంది అభిమానులు తరలి వచ్చే ఈ మ్యాచ్కు భద్రత కల్పించడం కష్టమవుతుందని.. అందుకని మ్యాచ్ను ముందు తేదీకి అంటే అక్టోబర్ 14న నిర్వహించాలని అహ్మదాబాద్ పోలీసులు బీసీసీఐని కోరారు. అయితే.. బీసీసీఐ మాత్రం తేదీని మారుస్తున్నట్టు ఎలాంటి ప్రకటన చేయలేదు. షెడ్యూల్ ప్రకారమే మ్యాచ్ నిర్వహిస్తారా? లేదా ముందు రోజు ఆడిస్తారా? అనే దానిపై త్వరలోనే స్పష్టత రానుంది.

### పాక్‌పై తిరుగులేని రికార్డు

వరల్ కప్‌లో భారత్‌కు పాక్‌పై తిరుగులేని రికార్డు ఉంది. ఇప్పటివరకూ ఇరుజట్లు ఏడుసార్లు తలపడగా ఏడుసార్లు మన జట్టే గెలుపొందింది. చివరిసారిగా భారత్, పాక్ 2019 వరల్ కప్‌లో ఢీ కొన్నాయి. అప్పుడు కూడా టీమిండియా దాయాదిని చిత్తుగా ఓడించింది. ఈసారి సొంత గడ్డపై వరల్డ్ కప్ జరగనుంది. అందుకని ఇరుజట్ల పోరు కోసం అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అక్టోబర్ 5న ఇంగ్లండ్, న్యూజిలాండ్ మ్యాచ్‌తో వరల్డ్ కప్ ప్రారంభం కానుంది.




## నెట్స్‌లో చక్కటి షాట్..

### ఆపై కిరాక్ డ్యాన్స్‌తో అలరించిన కోహ్లీ

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మైదానంలో సిరియస్‌నెస్ కొనసాగిస్తూనే చిలిపి చేష్టలతో నవ్వులు పూయిస్తుంటాడు. మ్యాచ్ స్తబ్దుగా సాగుతున్న సమయంలో డ్యాన్స్ చేసి, విచిత్ర హావభావాలను ప్రదర్శించి ప్రేక్షకుల్లో జోష్ నింపుతుంటాడు. ఈ రికార్డుల రారాజు తాజాగా ఇలాంటి పనే చేశాడు. వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందు నెట్స్ పేస్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో సాధన చేస్తున్న కోహ్లీ.. ఓ బంతికి చక్కటి షాట్ కొట్టి తనదైన శైలిలో సంబురాలు చేసుకు న్నాడు. 'మంచి బంతి వేస్తే ఇలా కొట్టాడేంటి..?' అన్నట్లు పాండ్యా చూస్తుంటే.. కోహ్లీ మాత్రం ఈ బంతి బౌండ్రీ దాటడం పక్కా అన్నట్లు డ్యాన్స్ చేశాడు. సాధారణంగా ఫీల్ అంపైర్లు ఫోర్ సిగ్నల్ ఇస్తున్నట్లు.. తనదైన డ్యాన్సింగ్ స్టైల్లో చేతులు ఊపుతూ విచిత్ర హావభావాలు పలికించాడు. ఈ వీడియో నెట్టింట్లో వైరల్గా మారగా.. అభిమానులు చిలిపి కామెంట్స్ చేస్తున్నారు.

### ఐదొందల మ్యాచ్లో..

విండీస్తో జరిగిన రెండో టెస్టులో విరాట్ కోహ్లీ(121) అద్భుత సెంచరీతో రికార్డులు సృష్టించాడు. ఐదొందల అంతర్జాతీయ మ్యాచ్లో వంద కొట్టిన తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. అంతేకాదు దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ కంటే తక్కువ ఇన్నింగ్స్‌లోనే 76వ శతకం సాధించి మరో రికార్డు నెలకొల్పాడు.

## కృతిసనన్ బర్త్‌డే స్పెషల్ గిఫ్ట్..




'వన్ నేనొక్కడినే' సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసి తెలుగు ప్రేక్షకులను పలుకరించింది కృతి సనన్ . ఆ తర్వాత హిందీలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న ఈ బ్యూటీ ఇటీవలే ప్రభాస్‌తో 'ఆదిపురుష్'లో నటించింది. ఈ మూవీలో సీత పాత్రలో మెరిసి మంచి మార్కులు కొట్టేసింది. వరుస ప్రాజెక్టులతో తీరిక లేకుండా ఉన్న కృతిసనన్‌కు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఇవాళ కృతిసనన్ బర్త్ డే సందర్భంగా కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టింది. కృతిసనన్ సొంతంగా స్కిన్ కేర్ బ్రాండ్‌ను లాంఛ్ చేసింది. వందశాతం శాఖాహార , ప్లాస్టిక్ రహిత పదార్థాలతో తమ ఉత్పత్తులు ఉండబోతున్నాయని కంపెనీ తెలిపింది. పెటా ఆమోదం కూడా పొందిందని తెలియజేసింది. ఫైనల్‌గా మీ ముందుకు.. గురువారం మీ అందరినీ హైఫన్ ప్రపంచానికి స్వాగతిస్తున్నప్పుడు నా హృదయం సంతో షంతో, కృతజ్ఞతతో నిండిపోయింది. హైఫన్ అనేది కొత్త అవకాశాలతోపాటు జీవితానికి మరిన్ని అధ్యాయాలను జోడించే ఆశ. నా జీవితంలోని ఈ అధ్యాయం చాలా ప్రత్యేకమైనది.. అంటూ కృతిసనన్ స్కిన్ బ్రాండ్ గురించి చెప్తున్న వీడియోను షేర్ చేయగా.. నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. కృతిసనన్ ప్రస్తుతం టైగర్ ష్రాఫ్‌తో కలిసి గణ్‌పథ్ పార్ట్ 1లో నటిస్తోంది. దీంతోపాటు మరో రెండు సినిమాలు ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి.

మనం సినిమా
manamcinema

## నాలుగు డిగ్రీల చలిలో.. సమంత ఐస్ బాత్

టాలీవుడ్ స్టార్ నటి సమంత .. ప్రస్తుతం వెకేషన్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఇటీవలే స్నేహితులతో కలిసి ఇండోనేషియా బాలికి వెళ్లిన సామ్.. అక్కడ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తోంది. రోజుకో వీడియో, ఫొటోలతో అభిమానులను అలరిస్తోంది. నిన్న జిమ్ లో స్టంట్ వీడియో షేర్ చేసిన సామ్.. తాజాగా ఎముకలు కొరికే చలిలో ఐస్ బాత్ చేసిన వీడియోను ఇన్ స్టా స్టోరీస్ లో షేర్ చేసింది. నాలుగు డిగ్రీల చలిలో ఆరు నిమిషాల పాటు ఐస్ బాత్ చేసినట్లు పేర్కొంది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. సమంత.. ఏడాది పాటు సినిమాలు బ్రేక్




తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా మయోసైటిస్ వ్యాధితో బాధపడుతున్న సామ్.. తదుపరి చికిత్స కోసం అమెరికా వెళ్లే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే తన చేతిలో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసింది. విజయ్ దేవరకొండతో కలిసి ఖుషీలో నటించింది సామ్. ఈ సినిమా సెప్టెంబర్ 1న విడుదల కానుంది. ఇక బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ తో కలిసి సిటాడెల్ వెబ్ సిరీస్ ను కూడా సామ్ పూర్తి చేసింది. ఇది త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

### నాని టీం నుంచి హాయ్

## నాన్న షూటింగ్ అప్‌డేట్

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని నటిస్తోన్న తాజా చిత్రం హాయ్ నాన్న. నాని 30గా వస్తోన్న ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ శౌర్యువ్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ బ్యూటీ, సీతారామం ఫేం మృణాళ్ ఠాకూర్ హీరోయిన్గా నటిస్తోంది. రీసెంట్గా మేకర్స్ హాయ్ నాన్న ఫస్ట్ లుక్తోపాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా.. నెట్టింట్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. కొన్ని రోజులుగా కొనసాగుతున్న షెడ్యూల్లో మృణాళ్ ఠాకూర్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి చేసిందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అంతేకాదు త్వరలోనే నాని టీం నెక్స్ట్ షెడ్యూల్లో జాయిన్ కాబోతుందని టాక్. మృణాళ్ ఠాకూర్ ఇందులో యశ్న పాత్రలో నటిస్తోంది. నాని కూతురు పాత్రలో బేబి కైరా ఖన్నా నటిస్తోంది. మృణాళ్ ఠాకూర్ను తన స్నేహితురాలికి పరిచయం చేస్తూ బేబి కైరా చెప్తున్న డైలాగ్స్‌తో షురూ అయిన టైటిల్ గ్లింప్స్.. తండ్రీ కూతుళ్ల అనుబంధం నేపథ్యంలో హార్ట్ టచింగ్ ట్యూన్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తోంది. హాయ్ నాన్న చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజేందర్




రెడ్డి తీగల, మూర్తి కేఎస్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి మలయాళం కంపోజర్, హృదయం ఫేం హెశమ్ అబ్దుల్ వహబ్ సంగీతం అందిస్తున్నాడు. మృణాళ్ ఠాకూర్, నాని, బేబి కైరా మధ్య సాగే ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతున్నట్టు గ్లింప్స్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్.

### ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో వరుణ్ తేజ్

## పాన్ ఇండియా చిత్రం




టాలీవుడ్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా ఇప్పుడు ఇంట్రెస్టింగ్ లైనప్‌తో వస్తున్నా సంగతి తెలిసిందే. ఇక ఈ లైనప్‌లో అయితే గత కోన్ని రోజులు నుంచి ఆసక్తిగా వినిపిస్తు న్న ఇంట్రెస్టింగ్ కాంబో దర్శకుడు కరుణ కుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కే సినిమా కూడా ఒకటి. ఇక ఈ చిత్రం నుంచి అయితే మేకర్స్ ఈరోజు సాలిడ్ అప్‌డేట్‌ని అం దించారు. ఈ చిత్రానికి మేకర్స్ ఇంట్రెస్టింగ్ టైటిల్ మట్కా అనే దానిని ఫిక్స్ చేసి ఓ కాన్సెప్ట్ పోస్టర్‌ని కూడా రిలీజ్ చేసారు. దీనితో ఈ చిత్రం కంప్లీట్‌గా డబ్బులు బ్యాక్ డ్రాప్‌లోనే ఉంటుంది అని కన్ఫర్మ్ అయ్యింది. అలాగే ఈ చిత్రంలో ఇది వరకే వచ్చిన టాక్‌తో బాలీవుడ్ స్టార్ బ్యూటీ నోరా ఫతేహి కూడా కన్ఫర్మ్ అయ్యిపోయింది. అలాగే ఈ చిత్రంని అయితే మేకర్స్ పాన్ ఇండియా చిత్రంగా అనౌన్స్ చేయడం విశేషం కాగా షూటింగ్ త్వరలోనే స్టార్ట్ కానుంది. సంగీతం జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.